www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10 + 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 | సంచిక (Issue) : 161

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె. ఉ. 6.28; దుర్ముహూర్తం: మ. 12.40-1.32, మ. 3.16-4.09; అమృతఘడియలు: మ. 2.54-4.36; రాహుకాలం: ఉ. 7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | రాజమహేంద్రవరం సిటీ

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

JEE ADVANCED 2024
4,187+
శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో
JEE ADVANCED 2024
టాప్ 500 లోపు 122 ర్యాంకులు
టాప్ 1000 లోపు 203 ర్యాంకులు

JEE ADVANCED 2024 ఫలితాలు

Infinity Learn | 39



ALL INDIA 1 RANK
RAGHAV SHARMA
H.T. NO: 242053073* (DLP)

శ్రీచైతన్య విద్యార్థులమైన మేము...

పటిష్ఠమైన ప్రోగ్రాములతో... IITలో సాధించిన ఈ బెస్ట్ ర్యాంకులతో
మా తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతస్థాయిలో ఉంటామని ప్రమాణం చేస్తున్నాం

ఓపెన్ కేటగిరిలో ఆలిండియా టాప్ 10 లోపు 5 ర్యాంకులు

ALL INDIA OPEN CATEGORY RANK 4 — RHYTHM KEDIA
337/360 MARKS
H.T. No: 247025176*

పరీక్షా విధానంపై పట్టు వచ్చింది

నేను IIT-JEE లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 4వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య పటిష్ఠమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వీకెండ్ టెస్టులు, యూనిట్ టెస్టులు, గ్రాండ్ టెస్టుల ద్వారా చాలా ప్రశ్నల అధ్యయనం చేయడమే కాకుండా అధ్యాపకుల ప్రోత్సాహమే నన్ను విజేతగా నిలిపాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 6 — PUTTI KUSHAL KUMAR
334/360 MARKS
H.T. No: 246150349

రివిజన్ ప్రోగ్రామ్‌తో నేను ఎంతో నేర్చుకున్నాను

నేను IIT -JEE లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 6వ ర్యాంక్ సాధించి, నా తల్లిదండ్రుల కలలను సాకారం చేశాను. IIT లక్ష్యంగా రూపొందించిన ప్రోగ్రామ్స్ వల్లనే నేను నా IIT లక్ష్యాన్ని ఈజీగా సాధించాను. IPL Super 60 ప్రోగ్రామ్ లోని 2 గంటల బోధన, 9 నెలల రివిజన్ ప్రోగ్రామ్ లోని పార్టు టెస్టులు, గ్రాండ్ టెస్టులు, వీక్లీ అసైన్మెంట్స్ ఎంతో ఉపయోగపడ్డాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 7 — RAJDEEP MISHRA
333/360 MARKS
H.T. No: 241016176*

ప్రశ్నాపత్రాల స్టాండర్డ్ నన్ను ఎప్పుడూ ఎలర్ట్ చేసింది

నాకు IIT-JEEలో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 7వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య ప్రోగ్రాములు, స్టడీమెటీరియల్స్, రెగ్యులర్ గ్రాండ్ టెస్టు, Indepth Micro Analysis వల్లనే ఈ విజయం సాధ్యమయింది. గత రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ డౌట్ క్లియరింగ్ సెషన్లు, సబ్జెక్ట్ వారీగా, కాన్సెప్ట్ బలోపేతం చేసే సెషన్లు నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. శ్రీచైతన్య బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 9 — DHRUVIN HEMANT DOSHI
329/360 MARKS
H.T. No: 241106162

నాకున్న ఒత్తిడిని తొలగించి, ఆత్మవిశ్వాసం పెంచారు

IIT -JEE లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 9వ ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. శ్రీచైతన్య ఒత్తిడిలేని శిక్షణ, పటిష్టమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక, స్టడి మెటీరియల్ వల్లనే నేను ఐఐటీ క్రాక్ చేశాను. కేర్, మోటివేషన్, హైజీనిక్ ఫుడ్ తో ఇంటిని మరిపించే హాస్టల్ ఎన్విరాన్మెంట్ కారణంగా మాకు చదువుపై ఫోకస్ పెరిగింది. నాకు ఎంతో సపోర్ట్ గా నిలిచిన శ్రీచైతన్య విద్యాసంస్థ మేలు ఎప్పటికి మరచిపోలేను.

ALL INDIA OPEN CATEGORY RANK 10 — A S S D B SIDHVIK SUHAS
329/360 MARKS
H.T. No: 246119101

ఎగ్జామ్ ఎనాలసిస్ నా తప్పులను తెలిసేలా చేసింది

నేను IIT-JEE 2024 ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10వ ర్యాంక్ సాధించగలిగానంటే ఇందుకు ప్రధాన కారణమైన శ్రీచైతన్య IPL, Super 60 ప్రోగ్రామ్స్, స్టడీ మెటీరియల్, పరీక్షా విధానము, ఎర్రర్ అనాలసిస్ తో పాటు అధ్యాపకులు వ్యక్తిగత శ్రద్ధతో సందేహాలు నివృత్తి చేయడం, మేనేజ్మెంట్ స్నేహ పూర్వక ప్రోత్సాహంతో నా ఆశయానికి వెన్నుదన్నుగా నిలిచిన శ్రీచైతన్యకి కృతజ్ఞతలు.

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100లోపు 30 ర్యాంకులు

Rank	Name	H.T. No
12	RAGHAV SHARMA	242053073*
14	VEDANT SAINI	247004173
16	BISMIT SAHOO	242072080*
28	SHEKHAR JHA	242031290*
31	ISHAAN GUPTA	242014288*
34	N SIDDHARTH REDDY	246053446
38	AKSHAR ZALA	241019087*
43	KESHAV SINGHAL	242027289*
55	SATIVADA JYOTHIRADITYA	246022079
57	AADITYA KUMAR	242067130*
68	MAYANK JAIN	247004363
71	P V S D SAI MOHITH	246008172
74	HIMANSHU THALOR	242050438*
77	MOHAMMAD EMAAD ARIF	242054030*
83	AMAAN KHAN	242026030*
85	BIBASWAN BISWAS	245058146*
88	FENIL MAYANK PATEL	241006043*
91	AMAR SINHA	242057008*
93	HARDIK AGGARWAL	247007101*
94	G N NIRMALKUMAR	241110162*
95	UJJWAL SINGH	242050207*
96	ANIKET KUMAR	243035068
97	M E VENKATA PARTHIV	246162250
99	TANAY CHETAN KAKLIYA	242057318*
100	T V S SAI NAGA BHUSHAN	246016038

ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 100 లోపు 30 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 500 లోపు 122 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 1000 లోపు 203 ర్యాంకులు
ఆలిండియా ఆల్ క్యాటగిరి 100 లోపు 146 ర్యాంకులు
ఆలిండియా ఆల్ క్యాటగిరి 1000 లోపు 721 ర్యాంకులు



4,187+
JEE ADVANCED - 2024లో
శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

JEE MAIN | JEE ADVANCED
LONGTERM 2025
అడ్మిషన్లు జరుగుచున్నవి

శ్రీచైతన్య విద్యాసంస్థలు
Sri Chaitanya Educational Committee INDIA

Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net
SCAN QR CODE FOR WEBSITE

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS


తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...
Infinity Learn
IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య ఉత్తరాంధ్ర విద్యార్థుల విశ్వరూపం
(వైజాగ్, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లా బ్రాంచ్‌లు)
ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS
1 RANK BIBASWAN BISWAS*
3 RANK SATIVADA JYOTHIRADITYA
4 RANK VASANTA SRIRAJ
5 RANK HIMANSHU THALOR*
6 RANK RAJDEEP MISHRA*
8 RANK P V S D SAI MOHITH
9 RANK M E VENKATA PARTHIV
10 RANK A S S D B SIDHVIK SUHAS
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు
106 112 120 122 123 124 125 135 142 145 149
150 152 154 156 160 164 165 167 169 172 175
178 180 181 183 185 192 204 206 207 210 213
214 215 219 223 224 227 228 233 235 238 242
244 248 249 252 253 259 260 264 274 275 283
297 299 304 308 311 318 326 333 334 339 353
355 369 379 384 393 395 399 401 402 405 406
410 420 421 431 435 436 440 454 465 467 470
481 484 494 495 508 509 519 522 525 544 551
556 573 579 591 599 600 604 617 620 645 647
658 662 670 671 685 690 693 694 696 704 708
712 713 714 716 720 724 725 729 740 764 767
772 779 780 784 787 792 795 802 803 804 807
808 809 813 836 838 839 844 845 846 852 873
874 879 880 891 898 899 909 926 928 929 935
944 945 973 976 997 998 999 1000
Congratulations
IIT-JEE MAIN & ADVANCED
LONGTERM 2025
క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం
ADMISSIONS OPEN
VIJAYAWADA
RAMAN BHAVAN-I :
97040 65666, 96526 99222
VISAKHAPATNAM
80740 17511, 91772 06961
GUNTUR
97042 88444
ALL INDIA / STATE RANKS | JEE MAIN-2024 | JEE ADV-2024 | AP EAPCET | TS EAPCET
<=2500 | 100% | 100% | 80% | 80%
<=5000 | 100% | 100% | 60% | 60%
<=10000 | 75% | 75% | 30% | 30%
<=20000 | 50% | 50% | 20% | 20%
SC/ST/PW BEST RANKERS | 60% | 60% | |
Scan QR code for WEBSITE
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
ADMISSIONS OPEN
VIZAG
91774 44307
www.srichaitanyaknowledgehub.com

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
సోమవారం | 10-6-2024
Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru
రాజమహేంద్రవరం సిటీ

పంపా గేట్ల మరమ్మతులకు రూ.30లక్షల అంచనా వ్యయం

- నిధులకోసం నిరీక్షణ
- జిల్లా కలెక్టర్‌ను నివేదించాలని ప్రాథమిక నిర్ణయం
- మరోసారి పరిశీలించిన ఇరిగేషన్ ఉన్నతాధికారులు

-2లో

తాటిపర్తిలో ఆలయాల నిర్వహణపై వివాదం, ఉద్రిక్తత

- జనసేన వర్గీయులకు తాళాలు అప్పగింత
- తమను భాగస్వాములను చేయకపోవడంపై టీడీపీ వర్గీయుల ఆగ్రహం
- ఆలయంవద్ద ధర్నా.. పోలీసు, రెవెన్యూ అధికారులకు తాళాలు అప్పగింతతో సమసిన వివాదం

-2లో

వైసీపీ నేతల రాజకీయ స్వార్థానికి
నిరుద్యోగులు బలి

- ఉపాధి లేక వీధిన పడ్డ వేలాదిమంది వలంటీర్లు

తుని రూరల్, జూన్ 9: అన్ని వ్యవస్థలను అవస్థలు పాలు చేసిన గత వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడి వీరిని వీధి పాలు చేసింది. వలంటీర్ వ్యవస్థను ఐదేళ్లపాటు అధికశాతం రాజకీయాలకు ఉపయోగించుకుని ఎన్నికల సమయంలో వారిపై ఒత్తిడి తీసుకొచ్చి రాజీనామాలు చేయించింది. ప్రతి గడపకు సంక్షేమం, అభివృద్ధి పథకాలు చేరవేస్తామన్న నెపంతో వలంటీర్లు తీసుకొచ్చిన వైసీపీ వారిని పార్టీ ప్రచార కార్యకర్తలుగా చేసి పనులు చేయించుకున్నారు. వైసీపీ నేతల సిఫార్సులు చేసిన అభ్యర్థులనే గ్రామ, వార్డు వలంటీర్లను ఎంచుకున్నారు. అనుకూలంగా చేసే వారినే వలంటీర్లుగా ఉంచుకుని వారి బాగోగులు మాత్రం గాలికి వదిలేశారు. ఎన్నికల విధులకు వలంటీర్లను దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘం ఆదేశించడంతో వైసీపీ నాయకులు వలంటీర్లతో రాజీనామాలు చేయించారు. దీంతో ప్రస్తుతం వారి కుటుంబాలు వీధిపాలైన పరిస్థితి నెలకొంది. మరోసారి అధికారం చేజిక్కించుకునేందుకు ఎత్తుగడలు వేసిన వైసీపీ 50 కుటుంబాలకు ఒక వలంటీరును నియమించింది. ఎన్నికల్లో కూడా వారి చేతే ప్రచారం చేయించుకుని ఓట్లు సాధించుకునే పన్నాగాన్ని చేపట్టింది. దీన్ని గమనించిన ఎన్నికల సంఘం విధులకు దూరంగా ఉండాలని ఆదేశించింది. దీంతో దిక్కుతోచని వైసీపీ నాయకులు వలంటీర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించారు. ఉన్న ఊరిలో ఉపాధి కోల్పోయిన నిరుద్యోగులు లబోదిబోమంటున్నారు. జిల్లాలో నగరపాలక సంస్థ ఆరు మున్సిపాల్టీలు, 21 మండలాల పరిధిలో 11273 మంది వలంటీర్లు సేవలు అందిస్తున్నారు. ఇందులో 10వేలమంది వలంటీర్లు వైసీపీ నేతల ఒత్తిళ్లతో రాజీనామా లేఖలు అధికారులకు అందజేసి తప్పని పరిస్థితుల్లో నేతల వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ఫలితాలతో తాము చేసిన తొందర పాటు చర్యలకు వలంటీర్లు బాధపడే పరిస్థితి నెలకొంది.

ఉన్నత చదువులు చదివి విధి లేక..

జిల్లాలో డిగ్రీ, పీజీలు పూర్తి చేసి నిరుద్యోగ సమస్యతో తప్పనిసరి పరిస్థితుల్లో వైసీపీ నేతల మాటలు నమ్మి వలంటీర్లుగా నెలకు రూ.5వేల వేతనానికి విధుల్లో చేరారు. మండలంలో ఏ నేతకు ఆగ్రహం వచ్చినా వలంటీర్లను తొలగించి కొత్త వలంటీర్లను వేసుకున్నారు. తమకు అనుకూలంగా ఉంటానే కొనసాగిస్తామని లేని పక్షంలో ఇంటికి పంపుతామని, మండల స్థాయి నాయకులు చేసిన బెదిరింపులకు రాజీపడి తప్పని పరిస్థితుల్లో విధుల్లో కొనసాగారు. ఈ మేరకు మార్చి 16న ఎన్నికల ప్రకటన విడుదలైన వెంటనే వలంటీర్లను ఎన్నికల విధులనుంచి దూరంగా ఉండాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. నాలుగేళ్లపాటు ఇంటింటికీ పరిచయం పెంచుకున్న వలంటీర్లు తమకు దూరమైతే ఓట్లు రావడం కష్టమవుతుందని కొందరు నేతలు స్వార్థపూరితంగా బలవంతంగా రాజీనామాలు చేయించారు.

3నెలలుగా జీతాలు లేక విలవిల

జిల్లాలో రాజీనామాలు చేసిన గ్రామ, వార్డు వలంటీర్లకు పనులు లేక, జీతాలు లేక సతమతమవుతున్నారు. వేరే గత్యంతరం లేక ఇతర పనులు చేసుకుంటున్నారు. కొత్త ప్రభుత్వంలో తమకు మంచి రోజులు వస్తాయేమోనని ఎదురుచూస్తున్నారు.


పిఠాపురం పశువుల సంతలో అంతంత మాత్రంగా ఉన్న పశువులు

ఆనాటి కళ.. ఏదీ?

- అసౌకర్యాల చెరలో పిఠాపురం పశువుల చెంత
- నాడు ఉమ్మడి తూర్పుగోదావరి లోనే ప్రత్యేక స్థానం
- భారీగా తగ్గిన పశువుల సంఖ్య
- ఏళ్ల తరబడి కూలిన షెడ్లు అలాగే
- మునిసిపల్ ఆదాయానికి గండి
- ఇతర ప్రాంతాలకు తరలుతున్న రైతులు

పిఠాపురం, జూన్ 9: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్యేక స్థానం ఉంది ఈ సంతకు. సంత జరిగే రోజు వచ్చిందంటే అంతా సందడే. వేల సంఖ్యలో పశువులు, పదుల సంఖ్యలో వెలసే తాత్కాలిక దుకాణాలు.. లక్షల్లో సాగే క్రయ, విక్రయాలు.. దానిపై ఆధారపడి జీవనం సాగించే వందలాది కుటుంబాలు. ఇదంతా గత చరిత్ర. నేడు సంతకు వస్తున్న పశువుల సంఖ్య వందల్లోకి పడిపోయింది. పశువులను తీసుకువచ్చినా కొనేవారు లేక ఇతర ప్రాంతాల్లోని సంతలకు తరలిపోతున్నారు రైతులు. ఆపై అన్నీ అసౌకర్యాలే. మునిసిపల్ ఆదాయానికి గండి పడుతున్నా పాలకులు, అధికారులు పూర్వవైభవంపై దృష్టిపెట్టకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన పిఠాపురం పశువుల సంత క్రమేపీ తన ప్రాధాన్యాన్ని కోల్పోతోంది. సౌకర్యాలు లేకపోవడం, క్రయ, విక్రయాలు జోరు మందగించడంతో ఇక్కడ సంత జరుగుతుందా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పిఠాపురం పట్టణంలో ప్రతి శనివారం పశువుల సంత జరుగుతుంది. ఎనిమిదేళ్ల క్రితం వరకూ వేల సంఖ్యలో పశువులు వచ్చేవి. అదే సంఖ్యలో బేరసారాలు సాగేవి. పట్టణ శివారులో సువిశాలమైన స్థలంలో పశువుల సంత నిర్వహిస్తుండడం, రైతులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా నాలుగు భారీ పెంకుల షెడ్లు ఉండడంతో దూరప్రాంతాలు నుంచే వచ్చేవారికి సౌకర్యంగా ఉండేది. శనివారం సంతకు శుక్రవారం మధ్యాహ్నం నుంచే పశువుల రాక ప్రారంభమై శనివారం మధ్యాహ్నం వరకూ కొనసాగేది. వ్యాపారులు, రైతులు తమకు కావాల్సిన పశువులను కొనుగోలు చేసి ఇక్కడ నుంచే వాహనాలపై రెండు, మూడురోజులపాటు తరలించేవారు. ఇలా వారంలో మూడు, నాలుగురోజులు సందడి వాతావరణం ఉండేది. ఇక్కడే పదుల సంఖ్యలో తాత్కాలికంగా దుకాణాలు వెలసేవి. వందల కుటుంబాలు వీటిపై ఆదారపడి జీవనం సాగించేవి. పురపాలక సంఘానికి ఆశీలు రూపంలో భారీగా ఆదాయం వచ్చేది.

కనీసం పదిశాతం కూడా...


ఒకప్పుడు వేల సంఖ్యలో పశువులు సంతకు తరలివచ్చేవి. రైతులు తాము తీసుకువచ్చిన పశువులను విక్రయించి, అనువుగా ఉన్న వాటిని కొనుగోలు చేసి వెళ్లేవారు. పిఠాపురం సంతకు వచ్చామంటే పశువులు అమ్మడం, కొనడం జరగకుండా వెళ్లే పరిస్థితి ఉండదని రైతులు నమ్మకం. ఒకప్పుడు సంత ఆవరణ అంతా పశువులతో నిండుగా ఉండగా నేడు అందులో పదోవంతు కూడా నిండని పరిస్థితి. అప్పటితో పోల్చుకుంటే నేడు ఐదు నుంచి పది శాతానికి మించి పశువులు రావడం లేదని నాలుగైదు దశాబ్దాలుగా పశువుల క్రయ, విక్రయాలు సాగించే వ్యక్తులు చెబుతున్నారు. ఒకనాడు ఈ సంత వైభవం అలాంటిది. చూసిన బేరగాళ్లు, రైతులు ఇప్పుడున్న పరిస్థితి చేసి ఆవేదనకు గురవుతున్నారు.

అన్నీ అసౌకర్యాలే..

ప్రస్తుతం పశువుల సంతలో సౌకర్యాలు కొరత వెన్నాడుతోంది. సంతలో ఒక షెడ్డు పూర్తిగా శిథిలం కాగా దాన్ని తొలగించారు. రెండు షెడ్లు సగానికి పైగా కూలిపోగా వాటిని అలాగే వదిలివేశారు. దీనితో రైతులు విశ్రాంతి తీసుకునేందుకు, భేరసారాల నిర్వహణకు ఒక ప్రదేశమంటూ లేకుండా పోయింది. కొంతకాలం క్రితం పురపాలక సంఘం తాత్కాలిక షెడ్లు నిర్మించినా అవి అంతంతా మాత్రంగానే ఉపయోగపడుతున్నాయి. వర్షం కురిస్తే పశువుల సంత పూర్తిగా చిత్తడిగా, బురదమయంగా మారుతోంది. తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు అందుబాటులో లేకపోవడం ఇబ్బందికరంగా మారాయి. సంతకు వచ్చే పశువులకు నీరు తాగేందుకు వీలుగా ఉన్న చెరువుల్లో ఒకటి నిరుపయోగంగా మారగా, మరొక దాన్ని పూడ్చివేశారు. సంతకు కాంపౌండ్ వాల్ లేకపోవడం సమస్యగా మారింది. దీంతో వర్షాలు, ఎండ సమయాల్లో తాత్కాలికంగా సిమెంట్ స్తంభాల్లో వేసిన తాటాకుల పాకల్లో రైతులు సేదతీరుతున్నారు.

ఇదే కారణమా?

పశువుల సంతకు రైతులతోపాటు కబేళా నిర్వాహకులు, ఇతర వ్యాపారులు భారీగా తరలివచ్చేవారు. కబేళాలకు పశువులను తరలించే సమయంలో ఆంధ్ర తెలంగాణాతోపాటు మహారాష్ట్ర, ఒడిస్సా, తమిళనాడు వ్యాపారులు వచ్చి ప్రతి వారం కనీసం 500నుంచి 1,800 వరకూ పశువులను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించేవారు. ఇప్పుడు స్వచ్ఛంద సంస్థల నిఘా ఉండడం, హైకోర్టు ఆదేశాలతో అధికారులు సంత జరిగే సమయాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి నిఘా ఉంచుతున్నారు. దీంతో వీరంతా ఇతర ప్రాంతాల్లోని పశువుల సంతలకు తరలివెళ్లడం, సంతల బయటే కొనుగోళ్లు జరుపుతుండడం, స్థానిక పశువుల సంతలో సౌకర్యాలు లేకపోవడంతో క్రమేపీ పశువుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం సంతల్లో కంటే బయటే అధికంగా క్రయ, విక్రయాలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. దీంతో వేలసంఖ్యలో వచ్చే పశువుల సంఖ్య వందల్లోకి పడిపోయింది. అదే సమయంలో పశువుల క్రయవిక్రయాలు అనుకున్నంత సాగకపోవడంతో రైతులు పిఠాపురం సంతపై ఆసక్తి చూపడం లేదు. సంతకు వచ్చే పశువుల సంఖ్య తగ్గిపోవడంతో పురపాలక సంఘానికి వచ్చే ఆదాయానికి గండి పడింది. సౌకర్యాలు మెరుగుపరచడంతోపాటు రైతులు విశ్రాంతి షెడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మిస్తే పిఠాపురం పశువుల సంత గతంలో మాదిరిగా ఆదరణ పొందుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి అవమానం

- యర్రపోతవరంలో అంబేడ్కర్ విగ్రహం చేతిలో చెప్పులు దండ వేసిన దుండగులు
- కులాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే విధంగా రాతలు



యర్రపోతవరంలో అంబేడ్కర్ విగ్రహం చేతిలో చెప్పులు దండ వేసిన దృశ్యం



యర్రపోతవరంలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుభాష్

కె.గంగవరం, జూన్ 9: మండలంలోని యర్రపోతవరం లాకులవద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం చేతికి శనివారంరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చెప్పుల దండ వేశారు. అంతేకాకుండా గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబును, ఒక దళిత సామాజిక వర్గాన్ని దూషిస్తూ, కులాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే విధంగా పిచ్చి రాతలు రాశారు. ఆదివారం ఉదయం ఇది గమనించిన దళితులు ఆందోళనకు దిగారు. దళిత నాయకులు రవ్వ భూషణం, ఈరెళ్ళ రాజు తదితరులు దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

దుండగులను అరెస్టు చేస్తాం: ఎమ్మెల్యే సుభాష్

యర్రపోతవరం సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్ ఆదివారం సాయంత్రం అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కులాల మధ్య వైషమ్యాలు సృష్టించడం కోసం ఆకతాయిలను అడ్డుపెట్టుకుని కుటిల రాజకీయవాదులు చేస్తున్న చర్యలుగా అభివర్ణించారు. సర్పంచ్ ఇప్పటికే కులాల మధ్య వైషమ్యాలు సృష్టించడం కోసం పనిచేశాడని, మరో వ్యక్తి నాయుడు అనేవానిపై తమకు అనుమానాలు ఉన్నాయని, పోలీసులకు సమాచారం ఇచ్చామని చెప్పారు. పోలీసులు అతిత్వరలో పట్టుకుని అరెస్టు చేస్తామని చెప్పారు.

ఈ సంఘటనపై రామచంద్రపురం డీఎస్పీ రామకృష్ణ పర్యవేక్షణలో పామర్రు ఎస్.ఐ. కె.జానీబాషా కేసు నమోదు చేశారు. డీఎస్పీ రామకృష్ణ, సీఐ దొరరాజు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. వేలిముద్రలు సేకరించారు. డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నామని, దుండగులను వెంటనే పట్టుకుంటామని ఎస్.ఐ చెప్పారు.

23,500 కిలోల పీడీఎస్ బియ్యం స్వాధీనం



ఆలమూరు రోడ్డులో పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

ఆలమూరు, జూన్ 9: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ-ఆలమూరు రోడ్డులో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో ఆదివారం రీజనల్ విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడిచేసి స్వాధీనం చేసుకున్నారు. ఆలమూరు రోడ్డులో లారీలో తరలిస్తున్న బియ్యాన్ని విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు తనిఖీ చేశారు. వాటిని పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. 480బస్తాల్లో 23,500 కిలోల పీడీఎస్ బియ్యాన్ని కాకినాడ జగన్నాథపురం ప్రాంతానికి చెందిన ఎస్.నరసింహమూర్తి పశ్చిమగోదావరి జిల్లా శృంగవృక్షం నుంచి కాకినాడ రవాణా చేస్తున్నట్టు గుర్తించారు. బియ్యం విలువ రూ.18.69లక్షలుగా నిర్ధారించారు. రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి 6(ఎ) కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని విజిలెన్స్ ఎస్పీ కేఎస్ఎస్వీ సుబ్బారెడ్డి తెలిపారు. దాడుల్లో విజిలెన్స్ అధికారులు జగన్నాథరెడ్డి, వలీ, కిశోర్, సీఎస్‌డీటీ ఆలీషా, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



తాటిపర్తి అపర్ణాదేవి ఆలయం వద్ద టీడీపీ, జనసేన వర్గాల మధ్య తోపులాట



తాటిపర్తి, అపర్ణాదేవి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల తాళాలు, రికార్డులను జనసేన వర్గీయులకు అందజేస్తున్న దృశ్యం



తాటిపర్తి అపర్ణాదేవి ఆలయం వద్ద ధర్నా చేస్తున్న టీడీపీ నాయకులు

తాటిపర్తిలో ఆలయాల నిర్వహణపై వివాదం, ఉద్రిక్తత

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఆలయాల నిర్వహణపై వివాదం తలెత్తింది. ఇప్పటివరకూ బాధ్యతలు నిర్వర్తించిన వైసీపీ నేతలు తాళాలు, రికార్డులను జనసేన నేతలకు అప్పగించడం, అందులో తమను భాగస్వాములు చేయకపోవడంతో ఆగ్రహించిన టీడీపీ నేతలు ధర్నాకు దిగారు. దీంతో గ్రామంలో సుమారు నాలుగు గంటల పాటు తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. తాత్కాలికంగా తాళాలను పోలీసు, రెవెన్యూ అధికారులకు అప్పగించడంతో వివాదం సద్దుమణిగింది.

- జనసేన వర్గీయులకు తాళాలు, రికార్డులు అప్పగింత
- తమను భాగస్వాములను చేయకపోవడంపై టీడీపీ ఆగ్రహం
- ఆలయం వద్ద ధర్నా, తాత్కాలికంగా పోలీసు, రెవెన్యూ అధికారులకు తాళాలు అప్పగింతతో సమసిన వివాదం

గొల్లప్రోలు రూరల్, జూన్ 9: ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన తాటిపర్తి గ్రా మంలో అపర్ణా సమేత నాగేశ్వరస్వామి, వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల నిర్వహణ బాధ్యతలను అధికారంలో ఉన్న పార్టీ నేతలు చూస్తూ ఉంటారు. ఇప్పటివరకూ ఆలయ నిర్వహణ బాధ్యతలను వైసీపీ నేతలు పర్యవేక్షించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆలయాలకు సంబంధించిన తాళాలు, జమాఖర్చులు, రికార్డులను అప్పగిస్తామని వైసీపీ నేతలు సమాచారం ఇచ్చారు. దీంతో ఆలయం వద్దకు టీడీపీ, జనసేన నేతలు చేరుకున్నారు. ఇప్పటివరకూ ఆలయ కమిటీ ప్రతినిధులుగా ఉన్న వారు తాళాలు, రికార్డులను జనసేన నాయకులకు అప్పగించారు. దీనిపై టీడీపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈలోగా జనసేన నేతలు రికార్డులు, తాళాలతో అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించారు. కూటమి ప్రభుత్వంలో జనసేన, టీడీపీ, బీజేపీ భాగస్వామ్య పార్టీలుగా ఉన్నాయని, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం తామంతా కష్టించి పనిచేస్తే ఆలయ నిర్వహణలో తమ భాగస్వాములను చేయకపోవడంపై టీడీపీ నేతలు ఆగ్రహానికి లోనయ్యారు. ఈ సమయంలో రెండు వర్గాల మధ్య వాగ్వివాదం, స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. తాళాలు తీసుకుని జనసేన నేతలు వెళ్లిపోవడంతో ఆగ్రహించిన టీడీపీ నేతలు ఆల యం వద్ద ధర్నాకు దిగారు. పవన్ గెలుపు కోసం తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సూచనల మేరకు అహర్నిశలు కష్టించి పనిచేస్తే ఇలా చేస్తారా అంటూ టీడీపీ నేతలు మండిపడ్డారు. జనసేన, టీడీపీ వర్గాలు నుంచి కమిటీ ఏర్పాటుచేసి ఆలయాల నిర్వహణ బాధ్యత తీసుకోవాలి కానీ, ఇలా ఏకపక్షంగా జనసేన నాయకులు ఎలా తీసుకుంటారని, వారికి ఎలా తాళాలు అప్పగించారని వారు ప్రశ్నించారు. పెద్దల సమక్షంలో కమిటీ ఏర్పాటు చేసుకుని బాధ్యతలు ఇరుపక్షాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. వీరి ఆందోళనతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. తోపులాటలో టీడీపీకి చెందిన కాకి రామకృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి.



కాకినాడ డీఎస్పీ సమక్షంలో ఆలయ తాళాలను పోలీసు, రెవెన్యూ అధికారులకు అప్పగిస్తున్న దృశ్యం

పోలీసుల చర్చలు

ఆందోళన చేస్తున్న టీడీపీ నేతలతో కాకినాడ డీఎస్పీ హనుమంతరావు, పిఠాపురం సీఐ శ్రీనివాస్‌లు చర్చించారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భారీగా పోలీసులను మోహరించారు. ఇరువర్గాలు కలిసి చర్చించుకుని కమిటీలు ఏర్పాటు చేసే వరకూ తాళాలు, ఆలయ నిర్వహణను రెవెన్యూ, పోలీసు అధికారులకు అప్పగించారు. తాము తీసుకువెళ్లిన తాళాలను డీఎస్పీ సమక్షంలో గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ, ఆర్ఐ సురేష్‌లకు జనసేన నేతలు అందజేశారు. కమిటీ ఏర్పడిన తర్వాత తాళాలను వారికి అప్పగిస్తామని, అప్పటివరకూ ఆలయంలో పూజా కైంకర్యాలు అన్నీ యథావిధిగా కొనసాగుతాయని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. ఉద్రిక్తల నేపథ్యంలో తాటిపర్తిలోని ఆలయాలవద్ద పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు.

వన్నెపూడి ఉదంతంపై వివరాలు సేకరిస్తున్నాం

- తాటిపర్తి విషయంలో స్థానిక నేతలు నిర్ణయం తీసుకుంటారు
- జనసేన నేతలు సంయమనం పాటించాలి
- జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు

పిఠాపురం, జూన్ 9: కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మపై జరిగిన దాడి, తదనంతర పరిణామాలు పార్టీ దృష్టికి వచ్చాయని, దీనిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు తెలిపారు. పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఇందులో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని, తప్పుచేసిన వారిని ఎవ్వరినీ ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. ఈ మేరకు నాగబాబు ఆదివారం సాయంత్రం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. తాటిపర్తి గ్రామంలో జరిగిన సంఘటన గురించి తమకు సమాచారం ఉందని, పిఠాపురం కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక నేతలు చర్చించి దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. జనసైనికులందరూ సంయమనం పాటించాల్సి సమయం ఇదని చెప్పారు. ఎన్డీయేలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కీలక భూమిక పోషిస్తున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. ప్రధానిగా మోదీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం అనంతరం వారంరోజుల్లో పవన్‌కల్యాణ్ పిఠాపురం రానున్నారని వెల్లడించారు. పిఠాపురం కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ అందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి వీలుగా పిఠాపురంలో జనసేన నిర్వహణా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పిఠాపురంలో సాధ్యమైనంత వరకూ తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే అందరూ కూర్చొని సామరస్యంగా పరిష్కారమయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించుకుందామని చెప్పారు. సాగు, తాగునీరు సమస్యను అధిగమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరిస్తామని, సుద్దగడ్డ ఆధునీకరణపై పవన్ ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టాలని జనసైనికులు, వీరమహిళలు, పిఠాపురం ప్రజలను తాను అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.



లోవ క్షేత్రంలో భక్తుల కోలాహలం

- ఆలయానికి రూ.6.14లక్షల ఆదాయం

తుని రూరల్, జూన్ 9: ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవదేవస్థానం ఆదివారం భక్తులతో కోలాహలంగా మారింది. ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం కొలువు తీరేందుకు సిద్ధంగా ఉండటంతో మొక్కుబడులు చెల్లించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అనుచరగణంతో లోవకు వస్తున్నారు. ఆదివారం అమ్మవారి దర్శనార్థం వేకువ జామునే పెద్దఎత్తున రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం దర్శనభాగ్యం కల్పించడంతో భక్తులు క్యూలైన్‌లో బారులుతీరి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. కుటుంబ సమేతంగా లోవకు తరలివచ్చిన భక్తులకు వసతిగదులు అందుబాటులో లేకపోవడంతో దేవస్థానం ఏర్పాటుచేసిన ఆరుబయట మామిడితోటల్లో వంటషెడ్‌ల్లో వంటావార్పు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. ఆదివారం ఒక్కరోజు భక్తుల నుంచి వివిధ విభాగాల ద్వారా రూ.6.14లక్షల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఘాట్ రోడ్‌లో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో రూరల్ పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఆలయ ఈవో విశ్వనాథరాజు ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్-2024లో
తిరుమలకు అత్యుత్తమ ఫలితాలు



జెఈఈ అడ్వాన్స్‌డ్ లో ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులతో తిరుమల చైర్మన్ నున్న తిరుమలరావు

రాజమహేంద్రవరం రూరల్, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 పరీక్షా ఫలితాల్లో రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామంలోని తిరుమల విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు జీఎస్ వెంకట దుర్గసాయి 53వ ర్యాంక్, కె.శరణ్ తేజ అనురూప్‌రెడ్డి 62వ ర్యాంక్, కె.సాకేత్ ప్రవణ్ 92వ ర్యాంక్, బి.హర్షనాగవర్ధన్ 95వ ర్యాంక్, జి.సత్యనారాయణ, 114వ ర్యాంక్, పి.రాహుల్ 119వ ర్యాంక్, బి.హేమంత్ 123వ ర్యాంక్, ఎన్.నిశాంత్ 126వ ర్యాంక్, ఆర్.పవిత్ర 129 ర్యాంక్, ఎం.వినేష్‌కుమార్ 133వ ర్యాంక్, ఎంజీ వెంకట మహేష్ 136వ ర్యాంక్ సాధించారని విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఎమ్.చరణ్ తేజ 157వ ర్యాంక్, ఎన్.హార్దిక్ 217వ ర్యాంక్, జి.చంద్రప్రకాష్ 225వ ర్యాంక్, ఎమ్.శ్రీమణికంఠ, 235వ ర్యాంక్, టి.ఆదిత్య 236వ ర్యాంక్, సీహెచ్ ధనుంజయ 276వ ర్యాంక్, పి.సాయిఅమృత్ 291వ ర్యాంక్ సాధించారని తెలిపారు. అలాగే 342, 352, 372, 391, 407, 424, 427, 440, 476 ర్యాంక్‌లు సాధించారని తెలిపారు. వేయిలోపు 49 మంది, 3వేల లోపు 163 మంది, 5వేల లోపు 256 మంది, 10వేల లోపు 334 మంది ర్యాంక్‌లు సాధించారని తెలిపారు. 180 మంది పైనే విద్యార్థులు ఐఐటీలో సీటు సాధిస్తారని తెలిపారు. ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరిలతో కలిసి చైర్మన్ తిరుమలరావు అభినందించారు.

పిఠాపురంలో ఉమ్మడి జిల్లా ఆర్చరీ పోటీలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఆర్చర్లు

పిఠాపురం, జూన్ 9: కాకినాడ జిల్లా పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ఆర్చరీ పోటీలు ఆదివారం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. చింతూరు, రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం, కాకినాడ, పిఠాపురం, కిర్లంపూడి తదితర ప్రాంతాలకు చెందిన 150 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇండియన్, రికార్వ్, కాంపౌండ్ విభాగాల్లో విజేతలుగా నిలిచిన 30మంది ఆర్చర్లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. విజయవాడలో ఈనెల 22నుంచి 24వ తేదీ వరకూ జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాలకృష్ణ, పి.లక్ష్మణరావులు తెలిపారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ వి.కేశవరావు, మునిసిపల్ కౌన్సిల్ టీడీపీ ఫ్లోర్‌లీడర్ అల్లవరపు నగేష్, జనసేన నాయకుడు మార్నీడి రంగబాబు, ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, వీరబాబు, వియ్యపు రామన్నరాజు, మోర్త చినపండు, ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు కె.పద్మనాభం, పల్లా సురేష్, కౌన్సిలర్ పి.నాగేశ్వరరావు, కొత్తపల్లి బుజ్జి, సీహెచ్ వెంకటరమణలు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా కె.చిన్నబ్బాయి, జి.శివప్రసాద్, పి.కృష్ణ వ్యవహరించారు.

ఏపీ ఫైబర్ నెట్‌లో సమస్యలు పరిష్కరించాలి

- ఉమ్మడి జిల్లా ముఖ్య కేబుల్ ఆపరేటర్ల సమావేశం

కాకినాడసిటీ, జూన్ 9: ఏపీ ఫైబర్ నెట్‌లో గత ఐదు సంవత్సరాలుగా పేరుకు పోయిన సమస్యల పరిష్కారానికి కొత్త ప్రభుత్వం సహకారం అందించాలని ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ముఖ్య కేబుల్ ఆపరేటర్ల సమావేశం కోరింది. ఆదివారం స్థానిక జయ రెసిడెన్సీ కాన్ఫరెన్స్ హాల్‌లో కేబుల్ కుటుంబం పేరిట ఏర్పాటుచేసిన సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ బండారు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి స్టీరింగ్‌కమిటీ సభ్యుడు అడపా వెంకటరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేబుల్ రంగంలో టెక్నాలజీ పరంగా కేబుల్ ఆపరేటర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు ఉన్న వివిధ సంఘాలను రద్దుచేసి ఒకే వేదికగా ఆవిర్భవించాలని తీర్మానం చేశారు. త్వరలో అన్నిజిల్లాల్లో సమావేశాలు నిర్వహించి కమిటీలువేసి నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని మరో తీర్మానం చేశారు. తొలుత ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పసలపూడి సీతారామయ్య బండారు నరసింహమూర్తి, ద్వారంపూడి అర్జునరెడ్డి, రావులపాలెం కృష్ణారెడ్డి, ఒంటిపల్లి సురేష్ చౌదరి ఉమ్మడి జిల్లాలోని కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

పీఠంలో వెండి ధనస్సుకి పూజలు

- శ్రీలంక నుంచి బద్రీనాథ్ వరకు పలు దేవాలయాల్లో ధనస్సుకి పూజలు
- వచ్చే ఏడాదికి అయోధ్య ఆలయానికి ధనస్సు అందజేత

రాయవరం, జూన్ 9: జైశ్రీరామ్ అంటూ భక్తుల శ్రీరామ స్మరణల మధ్య అయోధ్య సీతారామ మందిరానికి బహూకరించే వెండి ధనస్సుకు వెదురుపాక విజయదుర్గా పీఠంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వెండి ధనస్సును తిలకించారు. అయోధ్యకు చెందిన చెల్లా శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో వివిధ దాతల విరాళాలతో సుమారు 12 కిలోల వెండి, ఒక కిలో బంగారంతో ఆరు అడుగుల పొడవు, మూడు అడుగుల వెడల్పు ఉండేలా తయారు చేయించిన ధనస్సును విజయదుర్గా పీఠానికి తీసుకువచ్చి పీఠాధిపతి గాడ్ సమక్షంలో పీఠంలో ఉన్న శ్రీసీతారాముల విగ్రహాల వద్ద ఉంచి పూజలు, హారతులు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాసశాస్త్రి మాట్లాడుతూ శ్రీలంక నుంచి బద్రీనాథ్‌వరకు ఆయా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ పుణ్య క్షేత్రాలు, ఆలయాలు, పీఠాల్లో ధనస్సుకు పూజలు నిర్వహించి వచ్చే ఏడాది అయోధ్యలో జరిగే సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ నాటికి అయోధ్య రామమందిరానికి ధనస్సును అందజేయనున్నట్లు చెప్పారు. అనంతరం పీఠంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, విజయదుర్గా సేవాసమితి ప్రతినిధులు గాదే భాస్కర నారాయణ, సత్యవెంకట కామేశ్వరి, పెద్దపాటి సత్యకనకదుర్గ, బలిజేపల్లి రమ, పీఠం పీఆర్వో బాబి, భక్తులు పాల్గొన్నారు.



వెండి ధనస్సును దర్శించుకుంటున్న పీఠాధిపతి గాడ్

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
కావలెను
SBI వారి Life Insurance నందు పార్ట్/ఫుల్ టైమ్ బిజినెస్ అవకాశం కలదు. 10th పాసైనవారు, రిటైర్డ్, హౌస్‌వైఫ్స్ మరియు ఇతర ఏజెంట్స్ M/F అభ్యర్థులు సంప్రదించండి: సెల్: 8142668444
AJD :177199

4 Lines CLASSIFIED Rs.230/- Only

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఆదిత్య విద్యార్థుల హవా

కాకినాడరూరల్, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కాకినాడ ఆదిత్య విద్యార్థుల హవా కొనసాగింది. జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో తమ విద్యార్థులు చారిత్రాత్మక విజయం సాధించినట్లు ఆదిత్య కార్యదర్శి ఎన్.కృష్ణదీపక్‌రెడ్డి తెలిపారు. ఏహెచ్‌సత్యనిహంత్ అఖిలభారత ఓపెన్‌కేటగిరీలో 2069వ ర్యాంకు, బి.రఘురామ్‌సహన్ 271తో ర్యాంకు సాధించారన్నారు. అదేవిధంగా ఈ ఫలితాల్లో వివిధ కేటగిరీలనుంచి 23,32,68,86,122,180 వంటి ర్యాంకులు పొందినట్లు తెలిపారు. అంతేకాకుండా అఖిలభారతస్థాయిలో అన్నికేటగిరీలనుంచి 100లోపు నలుగురు, 500లోపు 12మంది, 1000లోపు 22మంది అత్యున్నత ర్యాంకు లు సాధించారన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదిత్య చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్లు లక్ష్మీరాజ్యం, శృతి, సుగుణ తదితరులు అభినందించారు.

వాడపల్లి వెంకన్న
ఒక్కరోజు ఆదాయం రూ.4.66 లక్షలు

ఆత్రేయపురం, జూన్ 9: కోనసీమ తిరుమల వాడపల్లిలో వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి సఖినేటిపల్లి మండలం అంతర్వేదికరకు చెందిన గునిశెట్టి రాంబాబు-విజయలక్ష్మి దంపతులు రూ.లక్ష విరాళం సమర్పించారు. రావులపాలేనికి చెందిన సరిపెల్ల మురళీకృష్ణవర్మ రూ.10,116 ఇచ్చారు. దాతలకు స్వామివారి చిత్రపటాలను అందించారు. వివిధ సేవల ద్వారా ఆదివారం ఒక్కరోజు ఆదాయం రూ.4,66,705 లభించినట్టు ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు.

ఈసారి మిర్చిసాగు కష్టమే!



గత ఏడాది నల్లితామర పురుగు ఆశించడంతో దెబ్బతిన్న మిర్చి పంట(ఫైల్)

- మూడేళ్లుగా పంటకు ఆశిస్తున్న నల్లితామర పురుగు
- ఏజెన్సీలో తగ్గుతున్న మిర్చి సాగు విస్తీర్ణం
- వరుస నష్టాలతో రైతులు విలవిల
- మొక్కజొన్న, లంకపొగాకు, పత్తిసాగుపై రైతుల ఆసక్తి

ఎటపాక, జూన్ 9: విలీన మండలాల్లో ఈ ఏడాది మిర్చి సాగు బహుకష్టంగా కన్పిస్తోంది. గత మూడేళ్లుగా అన్నదాతలను అతలాకుతలం చేసి, అప్పుల ఊబి లోకి నెట్టేసిన నల్లితామర పురుగు భయంతో మిర్చి సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపడంలేదు. మిర్చి సాగు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తేనే కొంతమేర నష్టాల నుంచి బయటపడవచ్చని భావిస్తున్నారు. దీంతో ఈఏడాది మిర్చిసాగు కష్టంగా కనబడ డంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మిర్చి సాగు బదులు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, లంకపొగాకు, పత్తి, మినుము పంటలను సాగు చేసేందుకు సిద్ధ మవుతున్నారు. దాంతో ఈ ఏడాది పత్తి, మొక్కజొన్న, లంకపొగాకు, మినుముల సాగు పెరిగే అవకాశ ముంది. మిర్చి రైతులు వరస నష్టాలతోపాటు, నల్లితా మర పురుగు భయంతో గతంలో పది ఎకరాలు మిర్చి సాగు చేసిన రైతులు కేవలం ఒకటి నుంచి 3 ఎకరాల వరకు మాత్రమే సాగు చేసేందుకు ఆసక్తి చూపుతు న్నారు. అంతకంటే ఎక్కువ సాగు చేస్తే నల్లితామర పురుగు సోకి మళ్లీ నష్టపోవాల్సి వస్తుందనే భయంతో సాగుకు ముందడుగు వేయడంలేదు. సన్నచిన్న, కౌలు రైతులు అయితే అసలు మిర్చి పంట సాగువైపు ఆసక్తి చూపడంలేదు. దాంతో విలీన మండలాల్లో ఈ ఏడాది మిర్చిసాగు గణనీయంగా తగ్గనుందని హార్టికల్చర్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఎటపాక మండ లంలో 2021 ఏడాదిలో మిర్చి 2,950 ఎకరాల్లో సాగు చేయగా, 2022 ఏడాదిలో 2,450 ఎకరాల్లో, 2023 ఏడాదిలో 1,850 ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశారు. అయితే మాత్రం ఇంకా గణనీయంగా తగ్గే అవకాశముందని తెలుస్తోంది. ఇదేకాక ఈ ఏడాది విలీన మండలాల అన్నదాతలను గోదావరి వరద భయం కూడా వెంటాడుతోంది. గతేడాది గోదావరి వరద ప్రభావం లేకపోవడంతో పంటలు పెద్దగా దెబ్బతినలేదు. ఈఏడాది గోదావరి వరదల పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళనలో ఉన్నారు.



గత ఏడాది సాగు చేసిన మిర్చిపంట మోడులను తొలగించని దృశ్యం

మిర్చిసాగుతో రూ. 10లక్షలు నష్టపోయా

- వల్లభనేని కిషోర్, రైతు, గన్నవరం గ్రామం



గత మూడేళ్ల నుంచి మిర్చిపంట సాగు కలిసిరావ డంలేదు. నల్లితామర పురుగు ఆశించడంతో వరుస నష్టాలు చవిచూస్తున్నాం. గతేడాది పది ఎకరాలు మిర్చిపంట సాగుచేసి, రూ.10 లక్షలవరకు నష్టపోయా. ఈ ఏడాది కేవలం మూడు ఎకరాల్లో మాత్రమే మిర్చి సాగు చేద్దామని నిర్ణయించుకున్నాను. ప్రత్యా మ్నాయంగా ఎనిమిది ఎకరాల్లో అపరాల(మినుము) పంట సాగు చేయనున్నానని రైతు కిషోర్ మాట్లాడారు.

ఐదు ఎకరాల్లో పత్తి పంటసాగు

- పర్శిక వీర్రాజు, గిరిజన రైతు, కృష్ణవరం గ్రామం



గతేడాది 4 ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశాను. రూ.4లక్షల వరకు నష్టం వాటిల్లింది. బయట అప్పులు చేసి, మరీ పంటసాగు చేశాను. అప్పులు ఇంకా తీరలేదు. ఈఏడాది మిర్చిపంట బదులు 5 ఎకరాల్లో పత్తిపంట సాగు చేస్తాను. గోదావరి వరద భయం ఉన్నప్పటికీ పత్తిపంటే సాగు చేస్తానని రైతు వీర్రాజు అన్నారు.

నిధుల కోసం నిరీక్షణ

- జిల్లా కలెక్టర్‌కు నివేదించాలని ప్రాథమిక నిర్ణయం

అన్నవరం, జూన్ 9: సుమారు 12వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే పంపా రిజర్వాయిర్ వరదగేట్లు నిర్వహణ తీరుపై ఆదివారం ఇరిగేషన్ ఎస్.ఈ, సి.ఈ, ఈఈలు మరోసారి పరిశీలించారు. వరదగేట్ల మరమ్మతులకు సుమారు 30లక్షల అంచనా వ్యయం అవుతుందని లెక్కగట్టారు. ప్రస్తుతం నిధులలేమి కారణంగా ఏవిధంగా ముందుకెళ్లాలి అనేదానిపై జిల్లా కలెక్టర్‌కు ప్రాథమికంగా నివేదిస్తామని ఈఈ శేషగిరిరావు తెలిపారు. వర్షాలసీజన్ ప్రారంభమైతే రిజర్వాయిర్ గరిష్ఠ నీటిమట్టం దాటితే వరదగేట్ల ద్వారా నీటిని సముద్రంలోకి విడుదల చేయాల్సిన పరిస్థితి అయితే ఈగేట్లను ఎత్తడం, దించడం వంటి సందర్భాలలో 4వ నంబరు గేటుతో సమస్యలు వస్తున్నాయని తాత్కాలిక పనులకు సుమారు రూ.10లక్షల వరకు అవుతుందని అన్నారు.



పంపాగేట్లను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

50ఏళ్ల క్రితం జనరేటర్‌ను వినియోగించడం వలన తరచూ మరమ్మతులకు గురవుతుందని గుర్తించారు. వీటన్నింటిపై నివేదికను తయారు చేస్తామన్నారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు నిధుల విడుదలను కనీసం సీఎస్ఆర్ గ్రాంట్ ద్వారా అయినా విడుదల చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఎస్.ఈ శ్రీనివాసరావు, సీఈ సతీష్‌కుమార్, అన్నవరం పంపా అధికారిణి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ

సాంఘిక సంక్షేమశాఖ బాలుర వసతిగృహంలో అడ్మిషన్లు

జగ్గంపేట, జూన్ 9: జగ్గంపేటలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతిగృహంలో 2004-25 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని సంక్షేమాధికారిణి రోజా తెలిపారు. ఆరు నుంచి పదో తరగతి వరకు ఇక్కడ అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థులకు అన్ని సదుపాయాలు ఉన్నాయని, వివరాలకు 9948602176లో సంప్రదించాలని కోరారు.

సత్యదేవుడికి వేడుకగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న దేవస్థానం చైర్మన్, పీఆర్వో

అన్నవరం, జూన్ 9: సత్యదేవుడి సన్నిధిలో ఆర్జితసేవగా ప్రవేశపెట్టిన రథోత్సవ కార్యక్రమం ఆదివారం భక్తుల గోవిందనామస్మరణల నడుమ వేడుకగా జరిగింది. ఉదయం 10గంటలకు దేవస్థానం చైర్మన్ రోహిత్ టెంకాయి కొట్టి రథోత్సవం ప్రారంభించారు. స్వామి,అమ్మవార్లను రథంపై ఆశీనులు గావించి మేళతాళాలు, పండితుల వేదమంత్రోచ్చరణల నడుమ ముమ్మారు ప్రదక్షణ గావించారు.

సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు

రత్నగిరిపై ఆదివారం ఆరోగ్యప్రదాత అయిన సూర్యభగవానుడికి కళామందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ ఆసనాలతో సూర్యనమస్కారముల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్షీరాన్నం నివేదించి భక్తులకు పంపిణీ చేశారు.

సత్యదేవుడి సన్నిధిలో బొబ్బిలి ఎమ్మెల్యే పూజలు

అన్నవరం, జూన్ 9: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో ఆదివారం బొబ్బిలి ఎమ్మెల్యేగా ఇటీవల ఎన్నికైన బేబీ నాయన స్వామివారిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పీఆర్వో కృష్ణారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం దేవస్థానం చైర్మన్ రోహిత్ మర్యాదపూర్వకంగా కలసి స్వామివారి ప్రసాదం అందజేశారు.



ఎమ్మెల్యే బేబీ నాయనకు స్వామివారి ప్రసాదం అందజేస్తున్న చైర్మన్

'ఆర్టీసీ డ్రైవర్ వెంకటేశ్వర్లుపై సస్పెన్షన్ ఎత్తివేయాలి'



కాకినాడలో నిరసన వ్యక్తం చేస్తున్న డ్రైవర్లు

కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 9: కాకినాడ ఆర్టీసీ డిపో డ్రైవర్ వెంకటేశ్వర్లును అధికారులు అన్యాయంగా సస్పెండ్ చేశారంటూ, వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా ప్రభుత్వ డ్రైవర్స్ హెల్పర్స్ అసోసియేషన్ యూనియన్ డ్రైవర్లు కాకినాడ డిపో ఎదురుగా టెంటు వేసి నిరసన చేపట్టారు. మూడోరోజు డ్రైవర్లంతా నల్లబ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. వెంకటేశ్వర్లు అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని, కెఎంపీఎల్, ఈపీకేపేరుతో డ్రైవర్లపై వేధింపులు ఆపాలని, డ్రైవర్లకు రెస్ట్ సౌకర్యం కల్పించాలని, అక్రమ బదిలీలు నిలుపుదల చేయాలని, అసోసియేషన్‌పై పక్షపాతి వైఖరి మానుకోవాలని పలు డిమాండ్లు వ్యక్తం చేశారు. సస్పెన్షన్ ఎత్తేవరకు నిరసన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ ముఖ్య సలహాదారులు పెద్దిరెడ్డి సత్యనారాయణ, చైర్మన్ శేషుకుమార్, రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, డ్రైవర్లు పులి లోవరాజు, ద్వారంపూడి శ్రీను, ఎన్‌కె మూర్తి, సుధాకర్, ఎల్.శ్రీను పాల్గొన్నారు.

14న కాకినాడలో మెగా రక్తదాన శిబిరం

కాకినాడ సిటీ, జూన్ 9: ఈ నెల 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ సూర్యకళా మందిరంలో అన్ని రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు గోపు కాశీ విశ్వనాథ్, నరహరిశెట్టి రవికృష్ణ, మైలపల్లి విద్యాసాగర్ తెలిపారు. కాకినాడ ఎస్ఎంఎస్ రోటరీ హాల్‌లో ఆదివారం మెగా రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరించారు. రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు విద్యాసాగర్, రవికృష్ణ, కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ శిబిరంలో పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొని ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి ప్రాణదానం చేయాలని పిలుపునిచ్చారు. రోటరీ అనుబంధ క్లబ్‌ల అధ్యక్షులు దొడ్డి వీరేంద్ర, డాక్టర్ అవినాష్, అజయ్, కార్యదర్శులు బాబీ, వెంకట్, చందు, నాయక్, కృష్ణ, శేఖర్ తదితరులున్నారు.

జేఈఈ ఫలితాల్లో పలువురి ప్రతిభ

సామర్లకోట, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో సామర్లకోట కెఎస్ఎన్ విద్యాసంస్థకు చెందిన దేరా జీవన్‌కుమార్‌రెడ్డి 1097 ర్యాంకు, సానిపిని వర్షిణిసాయి విశిష్ట 5433 ర్యాంకు సాధించి జాతీయస్థాయిలో ఐఐటీలలో సీట్లు ఖరారు చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రాధాకృష్ణ తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్ కెవీ.కుమారి, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, కళాశాల సంచాలకులు శ్రీను అభినందించారు.

ఏలేశ్వరం: ఏలేశ్వరానికి చెందిన ప్రగళ్లపాటి వెంకట సూర్య ధనరాజ్ సాయి మోహిత్ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ప్రతిభ చాటాడు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 71వ సాధించాడు. ఈడబ్ల్యూఎస్‌లో 8వ ర్యాంకు సాధించాడు. అతడి తల్లిదండ్రులు సత్య కామేశ్వరరావు, అనురాధ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.

హుస్సేన్‌పురంలో మహాన్నదానం

సామర్లకోట, జూన్ 9: మండలంలోని హుస్సేన్‌పురంలో గ్రామ దేవత మదుగులమ్మ ఆలయం ఎదుట ఆదివారం ఆలయ కమిటీ ప్రతినిధులతో మహాన్నదానం నిర్వహించారు. ఈనెల 5 నుంచి జరుగుతున్న మదుగులమ్మ జాతర ఉత్సవాలు ముగింపు పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఈ మహాన్నదానంలో సుమారు 4 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చల్లా బుజ్జి, కోట అప్పారావు, చల్లా కొండ, కోట సురేష్, కోటా వెంకన్న, పుప్పాల శ్రీను, పుప్పాల నాయుడు, శ్రీను, అప్పారావు, ఎవర్న సూరిబాబు, మార్ని రాజు, మార్ని సూర్యారావు సేవలందించారు.

భజన బృందం సంఘం ఎన్నిక

గండేపల్లి, జూన్ 9: స్థానిక శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద వేట్లపాలెం గ్రామానికి చెందిన పెండ్యాల నాగేశ్వరరావు మాస్టర్ ఆధ్వర్యంలో మండల భజన బృందాలు అత్యవసర సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా వీరమల్ల సూరిబాబు, ఉపాధ్యక్షుడిగా వేముల బాపిరాజు, సెక్రటరీగా కొప్పుల రామకృష్ణ, ట్రెజరర్ కోడిగుడ్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పోతుల అమ్మాజీ, గ్రామ కమిటీ సేవ తాతారావు, వెంపాటి అనంతలక్ష్మి, కనుసుల సత్యనారాయణ, గొల్లవిల్లి బాబురావు, నక్క ఆంజనేయులు, పసుపులేటి శ్రీను, పట్నాల అన్నవరం, నాగరత్నకుమారి, వానపల్లి వరలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

గండేపల్లి, జూన్ 9: మండలంలో మురారి గ్రామ శివారులో వెలసిన కనకదుర్గమ్మ ఆలయానికి ఆదివారం జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సమేతంగా వంటా వార్పు చేసుకుని ఆనందంగా గడపడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

కొమరగిరి (కొత్తపల్లి), జూన్ 9: కొమరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. తమకు చదువు చెప్పిన ఆనాటి గురువులను ఈ సమ్మేళనానికి ఆహ్వానించి దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. పూర్వ విద్యార్థులందరూ సహపంక్తి భోజనాలు చేశారు. ఇక నుంచి ఏటా ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఆనందంగా జీవితాన్ని కొనసాగిద్దామని తీర్మానించారు. పూర్వ విద్యార్థుల్లో ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి సాయం చేద్దామని నిర్ణయించారు.



కొమరగిరిలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

కూటమి శ్రేణుల సంబరాలు

ఎమ్మెల్యే విజేతలకు అభినందనలు



ప్రత్తిపాడులో సత్యప్రభను సత్కరిస్తున్న దృశ్యం

ప్రత్తిపాడు, జూన్ 9: ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన వరుపుల సత్యప్రభ రాజాను ఆదివారం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించి అభినందించారు. నియోజకవర్గంలోని పెద్దనాపల్లి, ధర్మవరం, ప్రత్తిపాడు, లంపకలోవ, తదితర గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అలాగే స్థానిక వర్తక సంఘం నాయకులు అనంతపల్లి శ్రీను, కనపర్తి శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీను, పడాల శ్రీనివాస రెడ్డి, జ్యోతి ఎంపోరియం సత్యనారాయణ, రమేష్, గొంప రామకృష్ణ గజమాలతో సన్మానించారు. లంపకలోవ గ్రామ టీడీపీ నాయకులు గొంతిన సురేష్, ఎంపీటీసీ భార్గవి ఆధ్వర్యంలో గ్రామస్తులు మోటార్ బైక్‌గా ప్రత్తిపాడు విచ్చేసి సత్యప్రభను అభినందించారు. మండలంలోని ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు, జగ్గంపేట మండలానికి చెందిన టీడీపీ విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు మండపాక అప్పన్నదొర, మురారి టీడీపీ నాయకుడు సుంకవిల్లి రాజారావు బృందం సత్యప్రభను కలిసి అభినందించారు.

ఏలేశ్వరం: ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా వరుపుల సత్యప్రభ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఆదివారం ఏలేశ్వరం నుంచి కార్మికులు, తొట్టి రిక్షా యూనియన్, మార్కెట్ యూనియన్, ఆటో యూనియన్ సభ్యులు భారీగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పట్టణాధ్యక్షులు మూది నారాయణస్వామి, కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో సత్యప్రభను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెంద్ర శ్రీను, బూర్లు సత్తిబాబు, సతివాడ రమేష్, బాబ్జి, కిలారి రామచంద్రరావు, సామంతుల గోపి, కోరాడ కృష్ణ మోహన్ తదితరులున్నారు.

భారీ కేక్ కట్ చేసిన నెహ్రూ



జగ్గంపేటలో భారీ కేక్ కట్ చేస్తున్న నెహ్రూ

జగ్గంపేట, జూన్ 9: జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో తామరాడ మాజీ సర్పంచ్ గోకాడ శ్రీలత రాంబాబు దంపతులు ఏర్పాటు చేసిన 52 కిలోల భారీ కేక్‌ను ఎమ్మెల్యేగా గెలిచిన జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు, వారి కుమార్తె తోట సునీత, సర్వారాయుడు దంపతులు, నెహ్రూ సోదరుడు జ్యోతుల సుబ్బారావు తదితరులు హాజరై కట్ చేసి విజయోత్సవం నిర్వహించారు. అనంతరం నెహ్రూ విజయవాడ బయల్దేరి వెళ్లారు. గోకాడ రాంబాబు మాట్లాడుతూ నెహ్రూ మంత్రివర్గంలో కూడా స్థానం సంపాదించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, సత్తి సదాశివ రెడ్డి, బస్వా చినబాబు, రిటైర్డ్ ఎమ్మార్వో మూల స్వామి, జ్యోతుల సత్యమూర్తి, కంచుమర్తి రాఘవ, టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలున్నారు.

నానాజీకి శుభాకాంక్షలు



సర్పవరం జంక్షన్: నానాజీకి అభినందనలు తెలియజేస్తున్న ప్రముఖులు

సర్పవరం జంక్షన్, జూన్ 9: సంపూర్ణ విశ్వాసం ఉంచి అత్యధిక మెజారిటీతో ప్రజలు కూటమికి అధికారం అప్పగించారని, ప్రజా భాగస్వామ్యంతో పారదర్శకంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని కాకినాడ రూరల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన పంతం నానాజీ అన్నారు. ఆదివారం గొడారిగుంటలో నానాజీ నివాసానికి డైరెక్టర్ ఆఫ్ మెడిసిన్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎం రాఘవేంద్రరావు, బోట్‌క్లబ్ వాకర్స్ అధ్యక్షుడు అడబాల రత్నప్రసాదరావు, క్లబ్ కార్యదర్శి దాసరి శ్రీధర్, రాఘవరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం జిల్లా అధ్యక్షుడు బుద్దరాజు సత్యనారాయణరాజు, పలువురు రిటైర్డు అధికారులు, ప్రజా సంఘాల నాయకులు నానాజీకి శుభాకాంక్షలు తెలిపారు.

దివిలిలో విజయోత్సవ ర్యాలీ



దివిలి కేక్ కట్ చేసిన టీడీపీ మండలాధ్యక్షుడు

పెద్దాపురం, జూన్ 9: మండలంలోని దివిలి గ్రామంలో టీడీపీ కూటమి నేతలు ఆదివారం విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. టీడీపీ మండలాధ్యక్షుడు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి) ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయి కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించారన్నారు. ఇకపై రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమంతో పరుగులు పెడుతుందన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పెంకే శ్రీను, ఊడి శ్రీను, మానేపల్లి రఘు, రామకోటి, విజ్జపురెడ్డి సురేష్, శలపాక నాగేశ్వరరావు, మడికి శ్రీను, మేడి ప్రసాద్, రెడ్డి నాగరాజు (తమ్ముడు) పాల్గొన్నారు.

జనసేన ఫ్లెక్సీల చించివేత



జనసేన ఫ్లెక్సీలను చించివేసిన దృశ్యం

పిఠాపురం, జూన్ 9: పట్టణంలోని బైపాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన జనసేన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. పిఠాపురం ఎమ్మెల్యేగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్, కాకినాడ ఎంపీగా తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ విజయం సాధించిన అనంతరం జనసేన నేతలు పాదగయ జంక్షన్ ఇతర ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పాదగయ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్థరాత్రి, ఆదివారం తెల్లవారుజామున చించివేశారు. వీటిని ఆదివారం గమనించిన జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

రామోజీరావుకు నివాళి



తాళ్లరేవులో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించిన దాట్ల బుచ్చిబాబు

తాళ్లరేవు, జూన్ 9: అక్షరయోధుడు రామోజీరావు జర్నలిజం నైతికవిలువలకు మారుపేరని ఆయన లేని లేటు తెలుగు రాష్ట్రాలకు తీరనిదని ముమ్మిడివరం ఎమ్మెల్యేగా గెలిచిన దాట్ల బుచ్చిబాబు అన్నారు. ఆదివారం తాళ్లరేవు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో తాళ్లరేవు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. జర్నలిస్టులు రామోజీరావు ఆశయాల బాటలో పయనించాలన్నారు. టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: పట్టణంలో టీడీపీ నేత కౌన్సిలర్ అలమండ చలమయ్య నివాసం వద్ద రామోజీరావు చిత్రపటానికి టీడీపీ నాయకులు, కార్యర్తలు పూలమాలుల వేసి నివాళులర్పించారు. అలుపెరగని పోరాటయోధునిగా పాత్రికేయ రంగంలో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని చైర్‌పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. కార్యక్రమంలో వైబోగుల సుబ్బారావు, చిక్కాల లక్ష్మణరావు, గూడవిల్లి అర్జునరావు, గణేష్, బెల్లాని శ్రీను పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలి : వర్మ

పిఠాపురం, జూన్ 9: టీడీపీ, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు సంయమనం పాటించాలని, వివాదాలకు తావిచ్చే రీతిలో వ్యవహరించవద్దని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ కోరారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఆలయాల నిర్వహణపై వివాదం తలెత్తిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో ఉన్న ఆయన ఆదివారం రాత్రి ఫోన్‌లో విలేకరులతో మాట్లాడారు. కూటమి పార్టీలన్ని సమష్టిగా పనిచేసి జనసేన అధినేత పవన్‌ను రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించుకున్నామని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే పవన్ నియోజకవర్గానికి వచ్చిన తర్వాత ఆయన సమక్షంలో పరిష్కరించుకుందామని, ప్రజలకు అండగా నిలుద్దామన్నారు.

ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఈనెల 12వ తేదిన గన్నవరం విమానాశ్రయం సమీపంలో ప్రమాణస్వీకారం చేయనున్న స్థలంలో ఏర్పాట్లుకు ఆదివారం పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వర్మ పాల్గొన్నారు.



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న వర్మ

నీట్ పరీక్షా ఫలితాలపై విచారణ జరిపించాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి



ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న శివారెడ్డి, తాటిపాక మధు

కాకినాడ సిటీ, జూన్ 9: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన నీట్ పరీక్షా ఫలితాలపై, పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పీఆర్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఈ పరీక్షా ఫలితాల్లో దేశవ్యాప్తంగా 67మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు వస్తే అందులో 6 గురు విద్యార్థులు హర్యానా లోని ఒకే సెంటర్‌కు చెందినవారు కావడం అనుమానాలు కలిగిస్తోందన్నారు. తక్షణం ఎన్టీఏ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి డిగ్రీ విద్యార్థుల ఇంటెన్షిప్ చేయడానికి ఎలాంటి టెండర్ పిలవకుండా తన అనుకూల సాఫ్ట్‌వేర్ కంపెనీలకు ముడుపులు తీసుకుని అప్పజెప్పారని, తక్షణం విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జులై 8,9,10న కాకినాడ సూర్యకళా మందిరంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణా తరగతుల కరపత్రాలను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి ఆవిష్కరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గండి రవి, చింతలపూడి సునీల్, జిల్లా నాయకులు వెంకట్, మోహన్, దుర్గ, రవితేజ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యారంగం బలోపేతానికి సహకరించాలి'



మాట్లాడుతున్న ఎస్టీయూ అధ్యక్షుడు శ్రీనివాస్

కాకినాడ రూరల్, జూన్ 9: ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి నూతన ప్రభుత్వం సహకరించాలని ఎస్టీయూ కాకినాడ జిల్లా శాఖ విజ్ఞప్తిచేసింది. కాకినాడ ఎస్టీయూ భవన్‌లో ఆదివారం ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోర్త శ్రీనివాస్, కుసుమంచి కాశీ విశ్వనాథ్‌ల ఆధ్వర్యంలో జిల్లా శాఖ ద్వితీయ కార్యవర్గసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్త శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగంలో నూతన సంస్కరణలు చేపట్టాలని తెలుగు రాష్ట్రంలో తెలుగు, ఆంగ్ల భాషలో బోధన సమాంతరంగా కొనసాగించాలని, 12వ పీఆర్సీ అమలుకు ముందు ఐఆర్ 30శాతం ప్రకటించాలన్నారు. కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ 117వ జీవోను వెంటనే రద్దు చేసి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను కొనసాగించాలని కోరారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేసి జడ్పీ, మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలన్నారు. ఎస్టీయూ 78వ ఆవిర్భా దినోత్సవం సందర్భంగా వ్యవస్థాపకులు ఎం.మొయినుద్దీన్, రామోజీరావు మృతి పట్ల నివాళులర్పించారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు జానీ, కార్యదర్శి శ్రీను, ఆర్థిక కార్యదర్శి సత్యనారాయణ సుబ్బరాజు, సంపత్‌కుమార్, శేఖర్, అర్జున్‌కుమార్, రాజు, కిరణ్మయి, రాజేశ్వరి ఉన్నారు.

జ్యోతుల నెహ్రూ మంత్రి కావాలని పాదయాత్ర

జగ్గంపేట/గండేపల్లి, జూన్ 9: జగ్గంపేట ఎమ్మెల్యేగా గెలిచిన జ్యోతుల నెహ్రూ మంత్రి కావాలని కోరుతూ పలువురు పాదయాత్ర చేశారు. గండేపల్లి మండలం జెడ్.రాగంపేట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కందుల కొండయ్యచౌదరి, ఉండవల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది సభ్యులు రాగంపేట గ్రామం నుంచి అన్నవరానికి 50కిలోమీటర్లు పాదయాత్ర ఆదివారం ఉదయం ప్రారంభించి జగ్గంపేట చేరుకున్నారు. జగ్గంపేటలో రాష్ట్ర వాణిజ్యవిభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు స్వాగతం పలికి వారితోపాటు కొంత దూరం పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కందుల బాబ్జి, ఉండవల్లి వరప్రసాద్, దేవరపల్లి వెంకటేష్, కొడత బుజ్జి, అలమండ లక్ష్మణ్, గ్రామ టీడీపీ మహిళా అధ్యక్షురాలు సారిపల్లి సీతారత్నం, మహిళలు పాల్గొన్నారు.



అన్నవరం పాదయాత్ర చేస్తున్న నాయకులు

కిర్లంపూడి: శృంగరాయునిపాలెంలో సర్పంచ్ పట్టు చంటిబాబు ఆధ్వర్యంలో గ్రామంలో గల చర్చిలో జగ్గంపేట ఎమ్మెల్యేగా గెలిచిన జ్యోతుల నెహ్రూ మంత్రి కావాలని ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గరగ గోవిందు, గొడే బాల, డాక్టర్ సత్యానందం, బొజ్జపు నాగేశ్వరరావు, అల్లుమల్ల బాబి, కాతా సంతోష్, కరణం బూరయ్య,రాంబాబు ఉన్నారు.

ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారంతో సంబరాలు



సర్పవరం జంక్షన్: స్వీట్లు పంచుతున్న నాయకులు

సర్పవరం జంక్షన్, జూన్ 9: దేశ ప్రధానిగా మూడో సారి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేయడం పట్ల బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. ఆదివారం రాత్రి సర్పవరం జంక్షన్‌లో బీజేపీ రూరల్ నియోజకవర్గ కన్వీనర్ పితాని లీలావతి, జిల్లా నాయకులు కవికొండల భీమశేఖర్‌ల ఆధ్వర్యంలో ప్రయాణికులు, కార్యకర్తలకు స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులు పరస్పర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నాయకులు, కార్యకర్తలున్నారు.

ప్రత్తిపాడు: నరేంద్రమోదీ ప్రధానిగా మూడో సారి పదవీ ప్రమాణస్వీకారం చేయడంతో బీజేపీ నాయకుడు సింగిలిదేవ్ సత్తిరాజు, కర్రి ధర్మరాజు, కందా వీరాస్వామి, గున్నాబత్తుల రాజబాబు, చింతాకుల రామకృష్ణయాదవ్, కించు జోగిరాజు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



పిఠాపురంలో విరాళం అందజేస్తున్న దాత

పిఠాపురం, జూన్ 9: పట్టణంలోని పాదగయ క్షేత్రంలో వేంచేసి ఉన్న కుక్కుటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన దాత బద్దం సునీత రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆదివారం ఆలయ అధికారులకు అందజేసి ప్రతి ఏటా జూలై 6న అన్నదానం నిర్వహించాలని కోరారు. ఆలయ పర్యవేక్షకుడు కేవీ రమణ అన్నదాన విరాళ రశీదుతో పాటు స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు, ప్రసాదాలను దాతకు అందజేశారు.

నిత్యాన్నదానికి రూ. 50వేలు విరాళం



సామర్లకోటలో విరాళం అందజేస్తున్న దృశ్యం

సామర్లకోట, జూన్ 9: పంచారామ పుణ్యక్షేత్రమైన సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో దేవదాయ శాఖ నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భీమవరానికి చెందిన అడపా రామకృష్ణపార్వతి దంపతుల కుమారుడు అడపా లక్ష్మీనరసింహరాజు పేరిట రూ.50 వేల విరాళాన్ని ఆదివారం అందజేశారు. ఈ మేరకు ఆలయ ఈవో బళ్ల నీలకంఠం అందించిన సమాచారం మేరకు రామకృష్ణపార్వతి దంపతులకు ఆలయ మర్యాదలతో వేదస్వస్తి పలికి ప్రసాదాలు, స్వామి,అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ పండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు చినరాజప్ప పూజలు



ఇంద్రకీలాద్రిలో వేదాశీర్వచనం పొందుతున్న చినరాజప్ప, యనమల రామకృష్ణుడు

సామర్లకోట, జూన్ 9: పెద్దాపురం ఎమ్మెల్యేగా మూడో సారి అఖండ మెజార్టీతో గెలుపొందిన నిమ్మకాయల చినరాజప్ప ఆదివారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఎమ్మెల్యే చినరాజప్పతో కూడా పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ పండితులచే చినరాజప్ప, యనమలకు వేదస్వస్తి పలికి ప్రసాదాలు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

బీజేపీ, టీడీపీ నాయకుల సంబరాలు

రౌతులపూడి, జూన్ 9: టీడీపీ ఎంపీ, కింజారపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రి పదవి రావడంపై రౌతులపూడిలో బీసీ నాయకుడు కోళ్ల రవిబాబు నివాసంలో, బీజేపీ మండలాధ్యక్షుడు ఊటా నాగేసు ఆధ్వర్యంలో పారుపాక, లచ్చిరెడ్డి పాలెంలో సంబరాలు చేసుకున్నారు. భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో బీజేపీ కాకినాడ ఉపాధ్యక్షులు ఉమ్మడి వెంకటేశ్వరరావు, యాదగిరి శ్రీను, టీడీపీ యువ నాయకులు ఇటంశెటి అశోక్, కైశర్ల బాబులు, అల్లు బుజ్జీ, గంటా గోపి, సుర్ల సత్తిబాబు, గొర్లు చిట్టిబాబు, తండపు రెడ్డి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లికి అభినందన

కిర్లంపూడి, జూన్ 9: జగ్గంపేట నియోజకవర్గ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు రామచంద్రపురం గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్‌ను అభినందించారు. జగ్గంపేటలో కూటమి గెలుపునకు రమేష్ ఎనలేని కృషిచేశారని సత్కరించారు.

బుచ్చిబాబుకు వంగా గీత పరామర్శ

కొత్తపల్లి, జూన్ 9: పితృవియోగంతో బాధపడుతున్న సినీ దర్శకుడు సానా బుచ్చిబాబును కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత ఆదివారం పరామర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు. పలువురు వైసీపీ నాయకులు పరామర్శించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

జగ్గంపేట, జూన్ 9: భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య చేసుకోగా చికిత్స పొందుతూ మరణించింది. గండేపల్లి మండలం పి.నాయకంపల్లికి చెందిన గంగాభవానికి కాట్రావులపల్లికి చెందిన కుంచే దత్తాత్రేయతో 2015లో వివాహం జరిగింది. ఏడాదిపాటు సక్రమంగానే ఉన్న భర్త తర్వాత నుంచి మద్యం తాగి వచ్చి వేధించేవాడు. శనివారం రాత్రి దత్తాత్రేయ గొడవపడి భార్యపై చేయి చేసుకున్నాడు. ఆమె మనస్థాపం చెంది ఇంట్లో ఉరేసుకుంది. కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించింది. జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

Anand CINEMAS
(4 SCREENS)
Experience it in 4K Dolby Atmos
BHANUGUDI JUNCTION KAKINADA
BOOK ONLINE TICKETS Paytm
NOW SHOWING

BAJE VAAYU VEGAM (TEL) (U/A)
11-30AM, 2-15PM, 6-30PM, 9-15PM
CHHOTA BHEEM AND TEH CURSE OF DAMYYAN (T) 11-20AM, 6-20PM
BAD BOYS RIDE OR DIE (TEL) (U/A)
02-30PM, 10-00PM
PREMINCHODDU : 11-15AM, 6-15PM
LOVE MOULI : 2-20PM, 9-45PM
SATYABHAMA : 11-40AM, 2-40PM, 6-4PM

వర్మపై దాడి.. పవన్ సీరియస్..!



- వన్నెపూడి ఘటనపై విచారణకు ఆదేశం
- కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌కు బాధ్యతలు
- వారం రోజుల్లో పిఠాపురానికి జనసేనాని
- నివేదిక అందగానే బాధ్యులపై చర్యలు
- జనసైనికులు సంయమనం పాటించాలి: నాగబాబు

అమరావతి (ఆంధ్రజ్యోతి), పిఠాపురం, జూన్ 9: పిఠాపురంలో జనసేన గెలుపు కోసం తీవ్రంగా శ్రమించిన మాజీ ఎమ్మెల్యే వర్మపై కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో జరిగిన దాడిని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సీరియస్‌గా తీసుకున్నారు. ఈ సంఘటన వెనుక ఎవరున్నారు..? అనే దానిపై వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీనిపై విచారణ జరిపే బాధ్యతలను పిఠాపురం కో-ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ అప్పగించారు. ప్రస్తుతం ఆయన నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఆదివారం ఢిల్లీ వెళ్లారు. అక్కడి నుంచి వచ్చిన తర్వాత ఈ నెల 12న జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిజీబిజీగా ఉంటారు. అనంతరం ఆయన పిఠాపురం వెళ్లి అక్కడ పరిస్థితిని చక్కదిద్దనున్నారు. ఈ లోగా సంఘటనకు కారణాలు, ఇతర అంశాలపై పార్టీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ నివేదిక సిద్ధం చేయాని ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగానే పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఈ ఘటనలో పాలొన్నట్టు తెలిస్తే మాత్రం వారిపై తీవ్ర చర్యలు ఉంటాయన్న హెచ్చరికలు పంపించారు. తప్పు చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించది లేదని పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఇప్పటికే హెచ్చరించారు. అధినేత పవన్ కల్యాణ్ వచ్చిన తర్వాత ఘటనపై తుదినిర్ణయం తీసుకోనున్నారు.

ఘటనపై వివరాలు సేకరిస్తున్నాం: నాగబాబు

వన్నెపూడిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మపై జరిగిన దాడి, తదనంతర పరిణామాలు పార్టీ దృష్టికి వచ్చాయని, దీనిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఆదివారం తెలిపారు. పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఇందులో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుచేసిన వారిని ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తాటిపర్తి గ్రామంలో జరిగిన సంఘటన గురించి తమకు సమాచారం ఉందని, పిఠాపురం కో-ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక నేతలతో చర్చించి దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. జనసైనికులందరూ సంయమనం పాటించాలని కోరారు. సాధ్యమైనంత వరకూ తాను కూడా నియోజకవర్గంలోనే అందుబాటులో ఉంటానని, సమస్యలు ఏమైనా ఉంటే కూర్చొని పరిష్కరించుకుందామని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మారు

- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

తిరుమల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మి ఓటు వేశారని, దీనిపై చర్చ ఎందుకని అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని వ్యాఖ్యానించారు. తిరుమల శ్రీవారిని ఆదివారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఓడిపోవడంపై స్పందిస్తూ 'ఇది ప్రజాతీర్పు అన్నారు. ఆ తీర్పుకు శిరసా వహించాల్సిందే. సీన్ ఈజ్ ఓవర్' అన్నారు. 40 శాతం ఓట్లు వచ్చాయని ఇప్పటికే జగన్మోహన్‌రెడ్డి తెలిపారని, అక్కడినుంచి నిలబడి వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతామని చెప్పారు. ఇదే తమ ప్రధాన అజెండా అని చెప్పారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి గిరిజనులంతా తరలిరావాలి: ధారునాయక్

అమరావతి,జూన్9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడి ప్రమాణస్వీకార కార్యక్రమానికి గిరిజనులంతా పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఘనవిజయం సాధించిన కూటమి తరపున ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించే దినంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. 16గిరిజన సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ సర్కార్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసి, రాష్ట్రంలో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపిన గిరిజనులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో గిరిజనులు ఎదుర్కొన్న ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

వీసీలు స్వచ్ఛందంగా తప్పుకోవాలి: ఏఎస్ రామకృష్ణ

అమరావతి,జూన్9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో నియమితులైన విశ్వవిద్యాలయాల ఉపకులపతులందరూ వెంటనే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం బలవంతంగా తొలగించక ముందే స్వచ్ఛందంగా తప్పు కోవాలని సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన చేస్తూ, ముఖ్యంగా ఆంధ్రావర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి, నాగార్జున వర్సిటీ వీసీ రాజశేఖర్ వైసీపీ ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొన్నారు. వర్సిటీల్లో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంపై దృష్టి పెట్టకుండా, వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారు. అత్యుత్సాహంతో వర్సిటీల్లో వైఎస్సార్ విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు. వైసీపీ ఘోరంగా ఓడిపోయి, కూటమి ఘన విజయంతో అధికారం చేపడుతున్నా, ఇంకా ఏ ముఖం పెట్టుకుని, వీసీ పదవుల్లో కొనసాగుతారని మండిపడ్డారు.

బాబు పాలనలో ఏపీ అభివృద్ధి చెందాలి

- కాబోయే సీఎంకు నవీన్ పట్నాయక్ అభినందనలు

భువనేశ్వర్, జూన్ 9: టీడీపీ అధ్యక్షుడు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కాలని బీజేడీ చీఫ్, ఒడిసా ఆపద్ధర్మ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించినందుకు చంద్రబాబును అభినందించారు. చంద్రబాబుతో మాట్లాడి అభినందనలు తెలియజేశానని ఆదివారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. తన రాజకీయ జీవితంలో చంద్రబాబుతో సుదీర్ఘ అనుబంధం ఉందని నవీన్ పట్నాయక్ పేర్కొన్నారు. ఏపీ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘనవిజయం సాధించగా, వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయిన సంగతి తెలిసిందే.

హైవేపై ఒరిగిన విద్యుత్ స్తంభాలు

- బెంబేలెత్తిన వాహనదారులు.. కాంట్రాక్టర్ కక్కుర్తే కారణం
- కత్తిపూడి- ఒంగోలు హైవేపై తప్పిన పెను ప్రమాదం



గుడివాడ, జూన్ 9: కాంట్రాక్టర్ కక్కుర్తి ఫలితంగా ఏకంగా జాతీయ రహదారి పైనే విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారిపై ఒక్కసారిగా స్తంభాలు వంగిపోవడంతో వాహనదారులు బెంబెలెత్తిపోయారు. గుడివాడ మండలం రామనపూడి గ్రామం వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం సుమారు 11.30 గంటలకు ఒక్కొక్కటిగా 7 స్తంభాలు నెలకొరిగాయి. అయితే ఆ సమయంలో వాహనాలేవీ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒరిగిన స్తంభాలు దాదాపుగా రహదారికి సగానికి పైగా ఆక్రమించడంతో ప్రమాదకరంగా మారాయి. కాగా, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. విద్యుత్ అధికారులు తీరిగ్గా సాయంత్రం 5 గంటలకు ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి వైర్లను కత్తించారు. స్తంభాలను యథావిధిగా వదిలేశారు. కనీసం అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయలేదు. దాదాపు ఐదున్నర గంటలపాటు ప్రజలు ఆ ప్రాంతంలో బిక్కుబిక్కు మంటూ గడిపారు. ఇక, ఈ స్తంభాలను వైసీపీ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్టర్ నాసి రకంగా వేశారు. స్తంభాలు నిలబెట్టే క్రమంలో సరైన ఫౌండేషన్ వేయలేదు. కక్కుర్తిగా పనులు చేపట్టడంతో అవి ఒరిగిపోయాయి. కాంట్రాక్టర్ వైసీపీ ముఖ్య అనుచరుడు కావడంతో అధికారులు నోరుమెదపలేక పోయారన్న ప్రచారం సాగుతోంది.



గేట్లకు రోప్ లేకుండా ఉన్న గాజులదిన్నె ప్రాజెక్టు



అసంపూర్తిగా జీడీపీ ఆనకట్ట బలోపేతం పనులు

'గాజులదిన్నె'కు గండం!

- గేట్లు పెట్టారు.. రోప్ కనెక్షన్లు మరిచారు
- వరద పోటెత్తితే గేట్లు తెరిచే అవకాశమే లేదు
- 30 కోట్ల బిల్లులు రాక చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు
- జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పొంచి ఉన్న ముప్పు
- మరో 'అన్నమయ్య డ్యాం' కాకముందే స్పందించాలి
- సాగునీటి నిపుణులు, రైతుల వినతులు

(కర్నూలు-ఆంధ్రజ్యోతి)

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల మనుగడ ప్రమాదంలో పడింది. జగన్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం కారణంగా ఇప్పటికే కడప జిల్లాలో అన్నమయ్య డ్యాం వరద ఉధృతికి కొట్టుకుపోయింది. అక్కడ ప్రాజెక్టు ఉండేదనే ఆనవాళ్లు కూడా లేకుండా పోయాయి. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో గాజులదిన్నె జలాశయానికీ అలాంటి ముప్పే పొంచి ఉంది. ప్రాజెక్టు ఆధునీకరణ, మరమ్మతుల్లో భాగంగా కొత్త గేట్లు బిగించారు. అయితే వాటి నిర్వహణకు వీలుగా రోప్స్, లైనాప్ ప్లేట్లు వంటివి ఏర్పాటు చేయలేదు. డ్యాం ఎగువన వర్షాలు పడుతున్నాయి. వరద పోటెత్తితే గేట్లు ఎత్తే అవకాశం లేకపోవడంతో ప్రాజెక్టుకు ప్రమాదం తప్పదని సాగునీటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేసిన పనులకు జగన్ ప్రభుత్వంలో రూ.30 కోట్లు బిల్లులు చెల్లించకపోవడంతో ఆరు నెలలు క్రితమే కాంట్రాక్టరు చేతులెత్తేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించకపోతే గాజులదిన్నె కూడా అన్నమయ్య ప్రాజెక్టు తరహాలో ఆనవాళ్లు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాయలసీమ జిల్లాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లో కర్నూలు జిల్లా గాజులదిన్నె (దామోదరం సంజీవయ్య సాగర్) ప్రాజెక్టు ఒకటి. కర్నూలు జిల్లా గోనేగండ్ల, కోడుమూరు, కృష్ణగిరి, దేవనకొండ, డోన్ మండలాల్లోని పలు గ్రామాల్లో రబీ పంటలకు 24,372 ఎకరాలకు సాగునీరు, కర్నూలు నగరం, కృష్ణగిరి, డోన్ పట్టణాలతో పాటుగా 125 గ్రామాలకు తాగునీరు ఈ ప్రాజెక్టు ద్వారానే అందుతోంది. బండగట్టు రక్షిత మంచినీటి పథకం ద్వారా పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 80 గ్రామాలకు పైగా తాగునీరు అందించాల్సి ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు తాగునీటి అవసరాల కోసం హంద్రీనీవా కాలువ నుంచి 3 టీఎంసీల నీటిని కేటాయించారు. దీంతో జలాశయం సామర్థ్యం 7.5 టీఎంసీలకు పెంచాలనే లక్ష్యంగా రూ.108 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అయితే ఆ తర్వాత జగన్ ముఖ్యమంత్రిగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదనలు సవరించి 5.5 టీఎంసీల సామర్థ్యానికి పెంచుతూ రూ.37 కోట్లతో ఆనకట్ట బలోపేతం, ఎత్తు పెంచడం వంటి పనులు చేపట్టారు. మరో రూ.12కోట్లతో కొత్త గేట్ల ఏర్పాటు పనులు చేపట్టారు. ఈ పనులను బీఎస్‌వీ కన్‌స్ట్రక్షన్, శ్రీ విజ్ఞేశ్వర కన్‌స్ట్రక్షన్ సంస్థలు దక్కించుకోగా.. విజయవాడకు చెందిన కాంట్రాక్టరు కోటిరెడ్డి సబ్ కాంట్రాక్టు తీసుకుని 2022 ఏప్రిల్ 26న పనులు చేపట్టారు.



ప్రాజెక్టుకు కొత్తగా ఏర్పాటు చేసిన గేట్లు

భారీ వరదొస్తే తిప్పలే

గాజులదిన్నె ప్రాజెక్టు ఆరు గేట్ల డిశ్చార్జ్ కెపాసిటీ (వరద విడుదల సామర్థ్యం) 80 వేల క్యూసెక్కులు. ఈ గేట్లకు దశాబ్దాలుగా మరమ్మతులు చేయకపోవడంతో తుప్పుపట్టాయి. నిర్వహణ కష్టంగా మారింది. కొత్త గేట్ల ఏర్పాటులో భాగంగా 2023 సెప్టెంబరులోనే ఫ్యాబ్రికేషన్ (తయారీ), ఎరక్షన్ (పాతవాటి స్థానంలో కొత్త గేట్లు అమర్చడం) వంటి పనులు పూర్తి చేశారు. వాటిని కిందకు, పైకి ఎత్తేందుకు(లిఫ్ట్) వీలుగా రోప్ కనెక్షన్లు, లైనాప్‌ప్లేట్స్ వంటి కీలకమైన పనులు చేయాల్సి ఉంది. చిన్న పనులే అయినా గేట్ల నిర్వహణలో ఇవే కీలకం. ఆనకట్ట బలోపేతం, గేట్ల ఏర్పాటు పనులకు దాదాపు రూ.30 కోట్ల మేర బిల్లుల చెల్లింపునకు జగన్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో పనులు చేయలేనంటూ కాంట్రాక్టరు చేతులెత్తేశారు. ఖరీఫ్ సీజన్ మొదలైంది. రుతుపవనాలు ఆశాజనకంగా ఉండటంతో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేస్తున్నారు. కర్నూలు జిల్లాలో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 77.7 మి.మీ. కాగా ఆదివారం (9వ తేదీ) నాటికే 97.9 మి.మీ. కురిసింది. 3శాతం అధిక వర్షపాతం నమోదైంది. జలాశయం ఎగువన పత్తికొండ మండలంలో 89.9 మి.మీ.కు గానూ 154.6 మి.మీ. (72% అధికం), ఆలూరు ప్రాంతంలో 77.5 మి.మీ.కు గానూ 108.2 మి.మీ.(40% అధికం), మద్దికెర మండలంలో 70.2 మి.మీ.కు గానూ 77.4 మిల్లీమీటర్లు (10% అధికం) వర్షం పడింది. రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అదే జరిగితే డ్యాంకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ఎఫ్ఆర్ఎల్ లెవల్ దాటి వరద పోటెత్తితే గేట్లు ఎత్తాల్సి వస్తుంది. కొత్తగేట్లకు రోప్స్, లైనాప్ ప్లేట్ల పనులు చేయకపోవడంతో ఆనకట్టకు గండి కొట్టకపోతే కొట్టుకుపోయే ప్రమాదం లేకపోలేదు. కడప జిల్లాలో 2022 నవంబరులో అధిక వరద అన్నమయ్య ప్రాజెక్టుకు పోటెత్తడంతో ఒక గేటు రోప్ తెగిపోయి అడ్డంగా ఇరుక్కుపోవడంతో పైకి ఎత్తలేని పరిస్థితి. సామర్థ్యానికి మించి వరద రావడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. ఈ ఘటనలో 40 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు పలు గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. అలాంటి పరిస్థితులు రాకముందే గాజులదిన్నె ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు పూర్తిచేసి నిర్వహణకు అనుకూలంగా రోప్స్, లైనాప్ ప్లేట్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

తక్షణమే మరమ్మతులు చేపడతాం

గాజులదిన్నె ప్రాజెక్టుకు కొత్త గేట్లు ఏర్పాటు చేశాం. రోప్స్, లైనాప్ ప్లేట్లు ఏర్పాటు వంటి పనులు చేపట్టాల్సి ఉంది. భారీ వరదలు వస్తే ఆనకట్టకు ప్రమాదం ఉన్న మాట నిజమే. కాంట్రాక్టరుపై ఒత్తిడి తెచ్చి తక్షణమే మిగిలిన పనులు చేయిస్తాం. ప్రాజెక్టుకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

\- కబీర్‌బాషా, సీఈ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, కర్నూలు



వైసీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 99 కోట్లు

- అసెంబ్లీలో 79% మంది నేరచరితులే
- 138 మందిపై క్రిమినల్ కేసులు: ఏడీఆర్

న్యూఢిల్లీ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): తాజాగా ఏపీ అసెంబ్లీకి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 138 (79%) మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 98 మందిపై సీరియస్ క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. మొత్తం ఎమ్మెల్యేల్లో 162 మంది సంపన్నులు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 174 మంది అఫిడవిట్లను విశ్లేషించిన ఏడీఆర్ శనివారం ఓ నివేదిక విడుదల చేసింది. టీడీపీ తరఫున పుట్టపర్తి ఎమ్మెల్యేగా గెలిచిన పల్లె సింధూర రెడ్డి అఫిడవిట్‌ను విశ్లేషించలేదు. 2019లో ఎమ్మెల్యేలుగా గెలిచినవారిలో 96 (55%) మందిపై క్రిమినల్ కేసులుండగా ఈసారి వారి సంఖ్య మరింత పెరిగింది. ముగ్గురిపై హత్య, 32మందిపై హత్యయత్నం కేసులు నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. 22మందిపై మహిళలపై దాడులకు పాల్పడిన కేసులు ఉండగా, ఒక ఎమ్మెల్యేపై అత్యాచారం కేసు నమోదైంది. పార్టీలవారీగా చూస్తే టీడీపీ తరపున గెలిచిన 134మంది ఎమ్మెల్యేల్లో 115 మంది, బీజేపీ టికెట్‌పై గెలిచిన 8 మంది, జనసేన తరపున విజయం దక్కించుకున్న 10 మంది, వైసీపీ తరపున గెలిచిన ఆరుగురిపై క్రిమినల్ కేసులున్నాయి. సీరియస్ క్రిమినల్ కేసులు నమోదైన వారిలో టీడీపీలో 82మంది, బీజేపీలో ఐదుగురు, జనసేనలో ఏడుగురు, వైసీపీలో నలుగురు ఉన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేల ఆస్తులే ఎక్కువ

గత అసెంబ్లీ ఎన్నికలలో 163 మంది కోటీశ్వరులు గెలవగా ఈసారి 162మంది గెలిచారు. టీడీపీలో 127, జనసేనలో 18, వైసీపీలో 9, బీజేపీలో 8 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులేనని ఏడీఆర్ తెలిపింది. ఎమ్మెల్యేల సగటు ఆస్తుల విలువ ఈసారి రూ.65.07 కోట్లు ఉండగా, గత అసెంబ్లీలో రూ.27.87 కోట్లుగా ఉంది. టీడీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.67.97 కోట్లు ఉండగా, వైసీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.99.19 కోట్లుగా ఉంది. బీజేపీ శాసనసభ్యుల సగటు ఆస్తుల విలువ రూ.34.29 కోట్లు, జనసేన ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.40.43 కోట్లుగా ఉంది.

- టీడీపీ అధినేత చంద్రబాబు రూ.931 కోట్ల ఆస్తితో అగ్రస్థానంలో ఉన్నారు. రెండోస్థానంలో నారాయణ రూ.824 కోట్లు, వైఎస్ జగన్ రూ.757 కోట్లతో మూడో స్థానంలో ఉన్నారు.
- మడకశిర టీడీపీ ఎమ్మెల్యే ఎం. ఎస్ రాజుకు అందరికంటే అతి తక్కువగా రూ.12 లక్షల ఆస్తి ఉంది.
- రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే మిరియాల శిరీష రూ.19 లక్షలు, కర్నూల్ ఎమ్మెల్యే జయసూర్యకు రూ.21 లక్షల ఆస్తులున్నాయి.
- పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ కుటుంబ ఆదాయం దాదాపు రూ.73 కోట్లు ఉంది.
- విద్యార్హతల వారీగా చూస్తే.. 49 మంది ఎమ్మెల్యేలు 5 నుంచి 12వ తరగతి వరకు చదువుకున్నారు.
- 122 మంది డిగ్రీ ఆపై ఉన్నత విద్యావంతులు. ముగ్గురు డిప్లొమా చేశారు.
- వయసుల వారీగా చూస్తే.. 12 మంది 25-40 ఏళ్ల మధ్య, 118 మంది 41-60 ఏళ్ల మధ్య 43 మంది 61-80 ఏళ్ల మధ్య ఉన్నారు. ఒక ఎమ్మెల్యే వయసు 82 ఏళ్లు.

సీఐడీ ఆధీనంలో 'బేవరేజెస్'

- కార్పొరేషన్ కార్యాలయంలో సోదాలు
- ఫైళ్లు క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు

అమరావతి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వంలో మద్యం విక్రయాల్లో జరిగిన అవకతవలను నిగ్గుతేల్చేందుకు సీఐడీ దూకుడు పెంచింది. రెండు రోజులుగా విజయవాడ ప్రసాదంపాడులోని ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కార్యాలయంలో సోదాలు చేస్తోంది. బేవరేజెస్ ఎండీ కార్యాలయం మొత్తాన్ని తన ఆధీనంలోకి తీసుకుంది. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోపిడీయే లక్ష్యంగా ప్రభుత్వ షాపుల ద్వారా అమ్మకాలు సాగించి, కమీషన్లు కొల్లగొట్టిన వైనంపై విచారణ చేస్తోంది. ఇష్టానుసారం ధరలు పెంచేసి, కమీషన్ల రూపంలో వేల కోట్లు దండుకున్న వ్యవహారంలో ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైంది. ఐదు అంతస్తులున్న భవనంలో మొదటి రెండు ఫ్లోర్లు ఎక్సైజ్ కార్యాలయంగా వాడుకుంటున్నారు. పై మూడంతస్తులు కార్పొరేషన్‌కు సంబంధించినవి. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి కార్యాలయానికి వచ్చి ఫైళ్లు తీసుకెళ్లినట్లు ఫిర్యాదు అందడంతో ఈ నెల 7న హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో సీఐడీ సోదాలు చేపట్టింది. అక్కడినుంచి వచ్చిన తర్వాత బేవరేజెస్ ఎండీ కార్యాలయాన్ని సీజ్ చేసింది. బయట పోలీసుల్ని కాపలా పెట్టి సీఐడీ అధికారులు లోపల సోదాలు చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు సోదాలు కొనసాగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జగన్ హయాంలో ఒక బాక్సు(కేసు) లిక్కర్‌పై రూ.250, బీరు కేసుపై రూ.150 చొప్పున వసూళ్లు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై విచారణ చేస్తున్నారు. ఏడాదికి నాలుగు కోట్ల కేసులకు తగ్గకుండా ఐదేళ్లలో 20 కోట్ల కేసుల మద్యం విక్రయించి వేల కోట్లు దండుకున్న అక్రమార్కులను గుర్తించే పనిలో ఉన్నారు. కమీషన్ల రూపంలో దోచుకున్న వేల కోట్లలో జగన్‌కు వాటా వెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో ఆ డబ్బు దాచి, అందులో కొంత ఎన్నికల్లో ఖర్చు చేశారని, మిగిలిన డబ్బంతా బెంగళూరుకు తరలించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమాలు ఇలా..

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 2019 అక్టోబరులో ప్రభుత్వ మద్యం షాపుల్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 3500 మద్యం షాపులను పూర్తిగా ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నారు. మద్యం షాపుల్లో ఏ బ్రాండ్లు అమ్మాలనేది ప్రభుత్వమే నిర్ణయించేది. లిక్కర్ కేసుపై రూ.250, బీరు కేసుపై రూ.150 కమీషన్‌గా ఇవ్వాలని మద్యం కంపెనీలకు వైసీపీ పెద్దలతో ప్రతిపాదన పెట్టించింది. ఇందుకు కంపెనీలు అంగీకరించలేదు. దీంతో... 'మీకు నష్టం జరగకుండా మద్యం ధర పెంచుతాం. ఆ పెంచిన ధరను తిరిగి కమీషన్ రూపంలో ఇవ్వండి' అనే విధానం తెచ్చారు. అందుకు కొన్ని కంపెనీలు అంగీకరించాయి. ప్రముఖ బ్రాండ్ల ఎంఎన్‌సీ కంపెనీలు మాత్రం ఒప్పుకోలేదు. దీంతో ఆయా కంపెనీల బ్రాండ్లను షాపుల్లో విక్రయించడం ఆపేశారు. 2020 జనవరి నుంచి వైసీపీ ప్రభుత్వ మద్యం షాపుల్లో జగనన్న బ్రాండ్లను విక్రయించింది. అలా అమ్మిన ప్రతి లిక్కర్ కేసు నుంచి వైసీపీ పెద్దలకు ముడుపులు అందాయి. గత ఐదేళ్లలో అమ్ముడైన లిక్కర్‌పై రూ.3600 కోట్లు, బీరుపై రూ.900 కోట్లు ప్రభుత్వం నుంచి కంపెనీలకు వెళ్లి, వైసీపీ నేతలకు చేరాయి. మొదట ఈ నగదు వసూలు వ్యవహారాన్ని హైదరాబాద్ కేంద్రంగా నడిపారు. కంపెనీలకు బిల్లులు చెల్లించిన వెంటనే వెళ్లి హైదరాబాద్‌లో కమీషన్లు ఇచ్చేవారు. ఈ క్రమంలోనే జగన్‌కు సన్నిహితంగా ఉండే ఓ ఫార్మా కంపెనీకి రూ.300కోట్లు ఇచ్చారు. ఆ కంపెనీపై ఐటీ దాడులు జరిగి మొత్తం సీజ్ చేయడంతో దుకాణాన్ని బెంగళూరుకు మార్చారని కంపెనీల ప్రతినిధులు అంటున్నారు. హైదరాబాద్‌లో ఐటీ కంపెనీ నడిపే వైసీపీ పెద్దల సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి ఈ వసూళ్లకు కేంద్రంగా వ్యవహరించారు. ఆ తర్వాత అనేక మంది వచ్చారు. సీఐడీ వీరందరికీ నోటీసులు పంపి విచారించే అవకాశం ఉంది. మద్యం బాటిళ్ల కేసులపై కమీషన్లు, ఇటు కార్పొరేషన్‌లో వసూళ్లు కలిపి మొత్తంగా 5 వేల కోట్లకు పైగానే దోపిడీ చేసినట్లు తెలుస్తోంది.

రెండు రాష్ట్రాల్లో ఎంత తేడా...

మేన్షన్ హౌస్ బ్రాందీ 180మి.లీ. క్వార్టర్ బాటిల్ కేసు (48 సీసాలు) ఏపీ బేవరేజెస్ కంపెనీల నుంచి రూ.1697కు కొనుగోలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం దాన్ని రూ.1094కు తీసుకుంది. అంటే ఓ కేసు ధరలో వ్యత్యాసం రూ.603. ఈ మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌కు అనధికారికంగా చేరినట్టు ఆరోపణలు ఉన్నాయి. జగన్ ప్రభుత్వం మద్యం షాపుల్లో ఒక్కో క్వార్టర్ బాటిల్‌ను రూ.220కి విక్రయించగా, తెలంగాణలో రూ.170కే అమ్మారు. ఇలా పేదలకు అధిక ధరలకు మద్యం అంటగట్టి వేల కోట్లు వెనకేసుకున్నారు.


వాసుదేవరెడ్డి నుంచి సజ్జల దాకా..

జగన్ పాలనలో మద్యం దోపిడీ తతంగం నడిపించేందుకు ఎక్సైజ్, బేవరేజెస్ కార్పొరేషన్‌లో పలువురు కీలకంగా పనిచేశారు. కమీషన్లు ఇచ్చే కంపెనీలకు మాత్రమే ఎండీ వాసుదేవరెడ్డి ఆదేశాల మేరకు ఆర్డర్లు వెళ్లేవి. తమకెందుకు ఇవ్వరని ఇతర ఉత్పత్తిదారులు ప్రశ్నిస్తే.. ఏదో మమ అనిపించేవారు. ఆ బ్రాండ్లను షాపుల్లో పెట్టి అమ్మకుండా, వాటిని ఎవరూ కొనట్లేదని వెనక్కి పంపేవారు. ఏ రోజు ఏ బ్రాండ్లు ఎక్కువ అమ్మాలన్నది సజ్జల రామకృష్ణారెడ్డి నిర్ణయించేవారు. ప్రతిరోజూ ఉదయం సజ్జల నుంచి బ్రాండ్ల చార్టు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రసాద్‌కు వెళ్లేది. ఆయన దాన్ని మద్యం డిపో మేనేజర్లు, షాపుల్లో సేల్స్‌మెన్‌కు పంపేవారు. దాని ప్రకారం మద్యం విక్రయించేవారు. మద్యం కంపెనీలకు బకాయిల విడుదల వ్యవహారాలను కార్పొరేషన్‌లో పదవీ విరమణ చేసిన వేణుగోపాల్ చూసేవారు. ప్రతి బిల్లులో 20శాతం కమీషన్ తీసుకుని బకాయిలు విడుదల చేసేవారు. మరో రిటైర్డ్ అధికారి శ్రీనివాసరెడ్డి 3నెలలుగా స్టాకు అమ్ముడుపోలేదనే కారణాన్ని చూపి ఎడాపెడా కంపెనీల నుంచి గ్రౌండింగ్ చార్జీలు వసూలు చేశారు.

బెట్టింగులే బలిగొన్నాయా?!

- అనుమానాస్పద స్థితిలో వైసీపీ నాయకుడి మృతి
- ఎన్నికల ఫలితాల రోజు నుంచి అజ్ఞాతంలోనే..

నూజివీడు టౌన్, జూన్ 9: ఏలూరు జిల్లా నూజివీడు మండలం తూర్పుదిగవల్లి వైసీపీ నాయకుడు జగ్గవరపు వేణుగోపాలరెడ్డి ఆదివారం అనుమానాస్పద స్థితిలో తన మామిడి తోటలోని షెడ్డు వద్ద మృతి చెందారు. తూర్పు దిగవల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి భర్త అయిన వేణుగోపాల్‌రెడ్డి ఇటీవల సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీల గెలుపు, ఓటములపై పలు బెట్టింగ్‌లకు మధ్యవర్తిగా వ్యవహరించినట్టు సమాచారం. దాంతో పాటు తాను సైతం భారీగా బెట్టింగులు కాసి డబ్బు కోల్పోయినట్టు చెప్పుకొంటున్నారు. దాదాపు 30 కోట్ల రూపాయల వరకు ఎన్నికల బెట్టింగుల్లో మధ్యవర్తిగా లేదా ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్నట్టు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాల రోజు నుంచి వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు కనిపించలేదు. ఈ క్రమంలో రెండురోజుల క్రితం పలువురు పందెం రాయుళ్లు వేణుగోపాల్‌రెడ్డి ఇంటిపై దాడి చేసినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున అతడు తన మామిడి తోటలోని షెడ్డు వద్ద అనుమానాస్పదస్థితిలో మృతి చెంది ఉండగా స్థానికులు గమనించి నూజివీడు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి శరీరంపై గాయాలు ఉండడంతో గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు నూజివీడు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు నూజివీడు రూరల్ ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.



వేణుగోపాల్‌రెడ్డి



జిమ్‌కు తిరిగి ఎన్టీఆర్ పేరు ఏర్పాటు చేసిన బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్, సాయి తదితరులు

మళ్లీ 'ఎన్టీఆర్ జిమ్'గా..

- గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో వైసీపీ శిలాఫలకాల ధ్వంసం
- వందలాదిగా పాల్గొన్న వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు
- 'ఎన్టీఆర్'ని టచ్ చేస్తే తీవ్ర పరిణామాలు: బ్రాహ్మణ చైతన్య వేదిక

గుంటూరు, జూన్ 9: గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ జిమ్ పేర్లను మార్చేందుకు గత వైసీపీ పాలకులు చేసిన కుట్రలను బ్రాహ్మణ చైతన్య వేదిక భగ్నం చేసింది. ఆ మేరకు స్టేడియంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అభిమానులు ఆదివారం ధ్వంసం చేశారు. స్టేడియంలోని జిమ్ నూతన భవనంపై 'ఎన్టీఆర్ జిమ్' అంటూ భారీ అక్షరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌శర్మ మాట్లాడుతూ ఎవరైనా అన్న ఎన్టీఆర్ పేరును టచ్ చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఎన్టీఆర్ స్టేడియంను వైఎస్సార్ స్టేడియంగా పేరు మార్చేందుకు వైసీపీ ప్రజాప్రతినిధులతో అధికారులు కుట్రపన్నారన్నారు. అందుకోసమే స్టేడియంలో నూతన భవన నిర్మాణం చేపట్టి వైఎస్సార్ జిమ్‌గా పేరు పెట్టేందుకు శిలాఫలకం ఏర్పాటు చేశారని మండిపడ్డారు. దీనిపై తాము హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశామని, అయినా.. మున్సిపల్ అధికారులు, వైసీపీ ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై నిర్మాణ పనులు ఆపకుండా అక్రమంగా కొనసాగించారని విమర్శించారు. హైకోర్టులో పిల్ పెండింగ్‌లో ఉన్నా, ఎన్నికల కోడ్ ఉన్నా అప్పటి మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్‌నాయుడు, మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి తదితరులు వైఎస్సార్ పేరుతో శిలాఫలకాలు ప్రారంభించేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారన్నారు. దీనిపైనా తాను హైకోర్టులో మరో పిల్ వేయగా వైసీపీ ప్రజా ప్రతినిధులు బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. భవన నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ నిధులు రూ.49 లక్షలు కేటాయించినట్లుగా చూపి ప్రజాధనాన్ని నొక్కేశారని, నూతన ప్రభుత్వం తక్షణమే ఆడిట్ జరిపించి ఆ డబ్బును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు వందలాదిగా పాల్గొన్నారు.

బలమైన ప్రతిపక్షంతోనే ఆరోగ్యకర ప్రజాస్వామ్యం!

- వచ్చే ఐదేళ్లు కేంద్రంలో మంచి పాలన: రజనీకాంత్
- చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణస్వీకారానికి వెళతానని వెల్లడి



చెన్నై, జూన్ 9(ఆంధ్రజ్యోతి): పార్లమెంటులో బలమైన ప్రతిపక్షాన్ని ప్రజలు ఎన్నుకొన్నారని, ఇది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి సంకేతమని తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం ఢిల్లీకి బయలుదేరిన ఆయన చెన్నై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఐదేళ్లు కేంద్రంలో ఎలాంటి పాలన ఉంటుందని భావిస్తున్నారని విలేకరులు ప్రశ్నించగా, మంచి పాలన ఉంటుందని భావిస్తున్నట్టు చెప్పారు. దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికైన ఘనతను మోదీ సాధించారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న కార్యక్రమానికి తనను ఆహ్వానిస్తే తప్పకుండా హాజరవుతానని రజనీకాంత్ తెలిపారు.

పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. జ్యోతి శ్రీవాస్తవ పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.



ఆ తల్లులకు వందనం

“అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్స్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్స్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్స్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని పించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ ‘ఐవైసీఎఫ్’ (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే ‘చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్’ సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో ‘లిటిల్ చెర్రీ మామ్’ పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత ‘లిటిల్ చెర్రీ ఫుడ్స్’ కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

> ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. ‘ఈమెకేం తెలుసు’ అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. ‘నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు’ అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్టులకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం.”

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే ‘వారియర్స్ వితవుట్ ఎ కాజ్’. “ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం” అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్ ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

“అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం” అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పడం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్ఆర్ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్ఫై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన ‘బీట్ ది హీట్’ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. “వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం” అని చెబుతున్న ‘వారియర్స్’ ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

నవ్య | చిత్రజ్యోతి

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై ‘సమరసింహ’మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట ‘సింహ’నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.

తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో ‘తాతమ్మ కల’ (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.

భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు.

తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టి పడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బతింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.




క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 208/5A, Diwancheruvu to Velugubanda Road, Palacharla (V), Rajanagaram Mandal, Rajamahendravaram - 533 102, Editor : K. Srinivas, RNI No. APTEL/2004/11740, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N.Prasad.


Happy Birthday
నందమూరి
బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
GREEN METRO MOVIES ప్రొడ్యూసర్
బొడ్డు రవిశంకర్‌రావు అధ్యక్షులు
కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ


నందమూరి వంశాంకురం..
తారకరాముని అంశాంకురం..
నటసింహం.. రాజకీయ రణసింహం..
అన్స్టాపబుల్ అన్న మాటకి అసలైన నిదర్శనం..
ఎవర్ గ్రీన్ అన్న పదానికి నిండైన ప్రతిరూపం..
నిక్కచ్చికీ నిజాయితికి నిలువెత్తు నిజరూపం..
కథానాయకుడి నుంచి మహానాయకుడై
ఎదిగిన విశ్వరూపం..
తెలుగు అక్షరానికున్నంత అందం..
తెలుగు భాషకున్నంత దర్పం..
కలబోసి వెలుగుతున్న తెలుగుతేజం..
సినిమారంగంలో ఉండి
తొలి హాట్రిక్ శాసనసభ్యులు...
నందమూరి బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
- WITH BEST WISHES -
KOMMINENI VENKATESWARA RAO
KANAKDURGA ARTS
B. SUDHAKAR NAIDU
KURNOOL
D. RAKESH CHOUDARY
TIRUPATI


ఈ చిత్రం ముగింపు ఎవ్వరికీ చెప్పవద్దు!
NVR CINEMA
PASSION STUDIOS
THE ROUTE
think
నా పేరు "మహారాజ"
నేను సెలూన్ షాపు నడుపుతున్నాను
నా "లక్ష్మి" పోయిందని పోలీస్ కేసు పెట్టాను
ఎవరా "లక్ష్మి" తెలుసుకోవాలంటే
తప్పక చూడండి!
విజయ్ సేతుపతి ప్రతిష్ఠాత్మక 50వ చిత్రం
మహారాజ
WRITTEN & DIRECTED BY NITHILAN SAMINATHAN
IN TELUGU & TAMIL
NETFLIX
IN THEATRES
JUNE 14TH
ANDHRA PRADESH & TELANGANA RELEASE BY: NVR CINEMA - 79895 67742, 99669 63111


SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS PRESENTS
FORTUNE FOUR CINEMAS
TEAM
NBK 109
ముచ్చటగా మూడోసారి అత్యంత భారీ మెజారిటీతో
అఖండ విజయం సాధించిన
మా నందమూరి బాలకృష్ణ గారికి శుభాకాంక్షలు
SMOKING IS INJURIOUS TO HEALTH